## 2

# అబద్ధ బోధకులను నిరసించుట

# (5-16)

పేతురు వలెనే (2 పేతురు 3:1), తన పాఠకులకు జ్ఞాపకంచేయడంలో గల తన బాధ్యత ఏమిటో యూదా అర్థంచేసుకున్నాడు. దుర్నీతిని సమర్థించడం ద్వారా దేవుని ప్రజలను అవినీతిమయం చేయడంలో యూదా మరియు తన పాఠకులకు తెలిసియుండిన "భక్తిహీనులైనవారు" మొట్టమొదటి వ్యక్తులు కారు. గతంలో దేవుడు తీర్పు తీర్చాడు; ఆయన మరలా తీర్పు తీరుస్తాడు. దేవుని నుంచి దూరంగా తొలగిపోయినవారితో ఆయన వ్యవహరించిన చరిత్ర విషయంలో తన పాఠకుల మనస్సుల్లో నూతనోత్సాహాన్ని నింపాల్సిన అవసరం ఏర్పడింది.

యూదా 5-19 వరకు కూడ బహు జాగ్రత్తతో నిర్మింపబడిన వ్యాజ్యమై యున్నది, అది విశిష్టంగా యూదులకు సంబంధించిన అర్థవివరణ (హెబ్రీ పవిత్ర గ్రంథాల మీద ప్రాచీన యూదులు రాసిన వ్యాఖ్యానాల) సాంకేతిక నిపుణతలను ఉపయోగిస్తున్నదంటూ ఇ. అర్లె ఎల్లిస్ తర్కిస్తున్నాడు.[1] మృత సముద్ర గ్రంథపు చుట్టలు మరియు ఇతరత్రా చోట్ల సంబంధిత సమానాంతరములున్నాయి. అబద్ధ బోధకులు, వారి సొంత మనఃకల్పిత ప్రణాళికలేవియు లేకుండా, దేవుని దాసుల చేత ముందుగానే ప్రవచింపబడిన ప్రవచనాలను నెరవేర్చుచుండిరనే విషయాన్ని తన పాఠకులు అర్థం చేసుకోవాలని యూదా ఆశించాడు. యూదా మాటలు అతనిని వ్యతిరేకించుచుండిన వారి గూర్చి సూటిగా ఉద్దేశింపబడిన దుష్ప్రచారమై యున్నదని మనము అర్థంచేసుకొనకూడదనేది, ఎల్లి తర్కమై యున్నది.

### అవిధేయులను దేవుని ఖండిస్తున్నాడు (5-7)

**5 ఈ సంగతులన్నియు మీరు ముందటనే యెరిగియున్నను, నేను మీకు జ్ఞాపకము చేయగోరుచున్నదేమనగా, ప్రభువు ఐగుప్తులోనుండి ప్రజలను రక్షించినను, వారిలో నమ్మకపోయినవారిని తరువాత నాశనము చేసెను. 6 మరియు తమ ప్రధానత్వమును నిలుపుకొనక, తమ నివాసస్థలమును విడిచిన దేవదూతలను, మహాదినమున జరుగు తీర్పువరకు కటికచీకటిలో నిత్యపాశములతో ఆయన బంధించి భద్రముచేసెను. 7 ఆ ప్రకారముగానే సొదొమ గొమొఱ్ఱాలును వాటి చుట్టుపట్లనున్న పట్టణములును వీరివలెనే వ్యభిచారము చేయుచు, పరశరీరానుసారులైనందున్న నిత్యాగ్నిదండన అనుభవించుచు దృష్టాంతముగా ఉంచబడెను.**

**వచనము 5.** దేవుడు తీర్పు తీ ర్చిన దానికి సంబంధించిన మూడు సంఘటనలతో యూదా మొదలుపెట్టుతున్నాడు. దేవునికి విరోధంగా తిరుగుబాటు చేసినవారి విషయంలో ఆయన చేసినట్టుగానే వారి మధ్య నున్న అబద్ధ బోధకులకు తీర్పు తీరుస్తాడనే సందర్భంలో

యూదా యొక్క తొలి పాఠకులకు ఈ ఉదాహరణములు స్మృతులై యుండినవి. 5-7 వచనములలో గల యూదా రచనా శైలి మరియు ఆయన సంబోధించిన విషయంలో, 2 పేతురు 2:4-7తో పోల్చబడగల స్పష్టమైన సమనాంతరములులన్నాయి. ఈ రెండూ కూడ పాత నిబంధనలో నుంచి ఉదాహరణములను తీసుకొంటూ చేయాల్సిన హెచ్చరికలు చేస్తున్నాయి. రెండు సందర్భములలో అవి ఒకే ఉదాహరణములను ఉపయోగిస్తున్నాయి. ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశం నుంచి బయలుదేరిన తరువాత అరణ్య ప్రదేశంలో ఆయనకు అవిధేయులైనప్పుడు దేవుడు వారికి తీ ర్చిన తీర్పు ఉదాహరణంలో మాత్రమే యూదా పత్రిక పేతురు రెండవ పత్రికకు భిన్నంగా ఉన్నది. దేవుడు నోవాహు దినాల్లో తీ ర్చిన తీర్పునకు పేతురు ఎక్కువగా ఆకర్షితుడవుతున్నాడు. ఐగుప్తు దేశం నుంచి బయలుదేరిన తరువాత అవిశ్వాసులైన ఇశ్రాయేలీయులు, దేవదూతలు, సొదొమ మరియు గొమొఱ్ఱా పట్టణములు యూదా చూపిస్తున్న ఉదాహరణమై యున్నవి. దేవదూతలు, నోవాహు దినములలో అవిధేయులైనవారు, మరియు సొదొమ, గొమొఱ్ఱా పట్టణములు పేతురు చూపిస్తున్న ఉదాహరణమై యున్నవి.

యూదా మరియు పేతురు చేత ఉపయెగింపబడిన ఉదాహరణములు సరిగ్గా ఒకటే కావు. ఈ తారతమ్యములు పత్రికలకు సంబంధించిన ప్రాముఖ్యత గూర్చి మనకు ఏమైనా తెలియజెప్పుతున్నాయా? అని మనము ప్రశ్నించుకోవాలి. ఇదే నిజమైతే, దాదాపు నిశ్చయంగా ఇదే నిజమైయున్నట్టు, ఈ ఇరువురు గ్రంథకర్తలలో ఒకరు మరొకరి పత్రికను ఉపయోగించుకుంటున్నట్లయితే, రెండవ గ్రంథకర్త ఒక ఉదాహరణమునకు ప్రత్యామ్నాయంగా మరొక ఉదాహరణమును ఎందుకు పేర్కొంటాడు? నాలుగవ ఉదాహరణమును తెలియజెప్పితే సరిపోదా? ఈ ఇరువురిలో ఏ గ్రంథకర్త, ఏ ఉదాహరణమును మొదట వ్రాసాడో చెప్పడానికి, ప్రత్యామ్నాయంగా వ్రాయబడిన ఉదాహరణములో ఏమైనా సంకేతమున్నదా? పత్రిక రచింపబడిన కాలమును లేదా సంబోధింపబడిన శ్రోతలను నిర్దిష్టంగా చూపించడానికి ఏమైనా సంకేతమున్నదా?

ఏది ఏమైనా, యూదా ప్రధానంగా ప్రబలి యుండిన యూదులైన క్రైస్తవులకు రచిస్తున్నట్లయితే, యూదుల చరిత్రకు రూపము ఏర్పడుతుండిన తొలి రోజుల్లో సంభవించిన సంఘటనల నుంచి తన పాఠకులు నేర్చుకొనవలెనని ఆయన ఆశించియుండవచ్చునేమో అనే విషయంలో మనము కొంచెం జాగ్రత్త వహించాల్సి వుంటుంది. ఈ హేతువునుబట్టియే అవిశ్వాసులై యుండిన ఇశ్రాయేలీయుల గూర్చిన ఉదాహరణమును ఆయన చేర్చియుండవచ్చు. యూదుల అవిధేయతను అంతగా పట్టించుకొననివాడై, పేతురు విస్తృతమైన శ్రోతలను ప్రతిస్పందింపజేయు ఉదాహరణములను ఎంపికచేసుకొని యుండవచ్చు. నోవాహు దినములలో ప్రదర్శింపబడిన అవిధేయత, జాతీయ యూదా మతము యొక్క చరిత్ర నుంచి కాదు, కాని సమస్త మానవాళి ఒక కుటుంబంగా అనుభవించిన సార్వత్రిక అనుభవం నుంచి తీసికొనబడిన ఒక ఉదాహరణమై యుండింది. యూదులైన పాఠకులు చేసే ఆక్షేపణకు పేతురు సుతిమెత్తనివాడై యుండినందువలన అవిశ్వాసులై యుండిన ఇశ్రాయేలీయుల గూర్చిన ఉదాహరణమును ఆయన విడిచిపెట్టి యుండవచ్చు.

అట్లయినను, చివరకు, అవిశ్వాసులై యుండిన ఇశ్రాయేలీయుల పట్ల యూదా, నోవాహు దినములలో అవిధేయిలై యుండినవారి పట్ల పేతురు ఎందుకు ఆకర్షితులయ్యారో

చెప్పడానికి స్పష్టమైన హేతువేదియు అగుపించడం లేదు. ప్రయోగింపబడిన ఈ ప్రత్యామ్నాయముల నుంచి మనము భావించుకొనగల కుటిలమైన సందేశాలేమియు లేవు. ఈ రెండు పత్రికలు వ్రాయబడిన క్రమము గూర్చి గాని, సరికదా, క్రమానుసారమైన శ్రోతల గూర్చి గాని మనము ఏర్పరచుకొనగల స్పష్టమైన భావనలూ లేవు ప్రత్యామ్నాయాల్లో ఎంతో కొంత ప్రాధాన్యత ఉండిందనేది సంభావ్యమై యున్నది, కాని ఆధునిక పాఠకునికి ఆ ప్రాధాన్యత పట్టించుకొనదగినది కానిదయ్యింది.

**ఐగుప్తు దేశంలో నుంచి వచ్చి, అటుపిమ్మట నాశనము చేయబడినవారి** అవిశ్వాస ప్రవర్తనను, వారి ప్రవర్తనకు సంబంధించిన ఒక సాధారణ దోషారోపణగా యూదా ప్రస్తావించియుండవచ్చు. మరొక ప్రక్క, కనాను దేశం గూర్చిన నివేదిక వినిన తరువాత ప్రజలు సణుగుట వంటిది (సంఖ్యాకాండము 14), ఏదో ఒక నిర్దిష్టమైన సంఘటన అతని మనస్సులో ఉండియుండవచ్చు. ప్రభువునందలి అపనమ్మకమునకు శిక్షగా దేవుడు, ఇశ్రాయేలీయులు అరణ్యములోనే నలుబది సంవత్సరములు సంచరించునట్లు చేసాడు. దేవుడు శిక్షించాల్సిన పరిస్థితిగా పరిణమించిన ఇశ్రాయేలు ప్రజల తిరుగుబాటుతనము యూదా పాఠకులకు ఒక హెచ్చరిక అయ్యింది. వారు, ఎలాగైనా క్రీస్తు దీవెనలు మనకుంటాయిలే అని అనుకొనకూడనివారై యుండిరి. 'దేవుని ప్రజలు' అని వారు పిలువబడినప్పటికిని, అబద్ధ బోధకుల బోధలు వినుచుండుట, దేవుడు వారికి తీర్పు తీర్చడానికి హేతువయ్యింది. 1 కొరింథీయులకు 10:6-13లో పౌలు ఎక్కువగా ఇదే బోధను బోధించాడు.

వారికి సువర్తమానమును అందజేసిన అపొస్తలిక బోధకుల నుంచి తమ పాఠకులు అదివరకే నేర్చుకొనిన విషయాలను వారికి గుర్తుచేయుచుండిరనే విషయాన్ని యూదా మరియు పేతురు స్పష్టం చేసారు (2 పేతురు 1:12, 13; 3:1). పాఠకులు ప్రథమమందు వినిన విషయాలనే అనుసరించాలని వారిని తిరిగి ఆహ్వానించాల్సిన అవసరమేర్పడింది. వారు అపొస్తలిక సాక్షుల నోట వినిన దానికిని వారు అబద్ధ బోధకుల నుంచి నేర్చుకొనిన దానికిని మధ్య సామాన్య ఆధారం ఏదియు లేకుండింది.

యూదా ముమ్మందటి ఛాయయై యుండిన మూల దృష్టాంతముతో కూడిన వివరణను ప్రయోగించాడు. అరణ్యములో సంచరించుచుండిన ఇశ్రాయేలీయులు ముమ్మందటి ఛాయయై యుండిన మూల దృష్టాంతములై యుండిరి; అయితే ఈ ముమ్మందటి ఛాయయైయుండిన మూల దృష్టాంతమెవరు? అరణ్యములోని ఇశ్రాయేలీయులు మరియు దేవుడు వారికి విధించిన శిక్ష యూదా సంబోధించిన సంఘములను సతమతము చేయుచుండిన అబద్ధ బోధకులకు సంభవింపనై యుండిన దానికి ఒక నమూనా అయ్యిందంటూ ఆయన సాధికారపూర్వకంగా పలికాడు. అలాగైతే, అబద్ధ బోధకులు, **నమ్మకపోయిన** ఇశ్రాయేలీయులకు సమాన పోలికయై యుందురా? అట్లయితే, వారు దేవుని నుంచి దూరంగా తొలగిపోక మునుపు, అబద్ధ బోధకులు క్రైస్తవ సమాజంలో విశ్వసనీయమైన సభ్యులై యుండిరని యూదా భావించియుంటాడు. వారు తిరిగి జన్మించారు. వారు క్రీస్తును ధరించారు మరియు దేవుని రాజ్యములో పాలుపంచుకున్నారు. అలాగైతే, ఒకానొక దినాన అబద్ధ బోధకులు వారిలో భాగమై యుండినప్పటికిని, వారు సత్యము నుంచి తొలగిపోవుట దేవుని సార్వభౌమమైన పరిపాలనా పరిధిలోపలే ఉండిందని తన పాఠకులకు వివరించాలనేది యూదా తెలియజెప్పుతున్న విషయమై యున్నది. క్రైస్తవులలో నుంచి భక్తిహీనులు లేచుట

మరియు లోకము వైపు తిరుగుట సాధ్యమనేది మొదటి నుంచి కూడ ఆయన మనఃకల్పనయై యుండింది.

యూదా తన పాఠకులకు ఒక హెచ్చరికను జారీచేయతలచాడనేది ఆయన ఇలా రాయడంలో గల మరొక కారణమై యుండింది. దేవునితో కలిగియున్న సంబంధం విషయంలో వారు ఏ మాత్రమును ఆత్మతృప్తిపొందినవారై యుండకూడదని ఆయన వారికి చెప్పదలచాడు. గతంలో, దేవుడేర్పరచుకొనిన ఇశ్రాయేలు ప్రజలు విగ్రహారాధన వైపు తిరిగారు, దేవుని సందేహించారు, అరణ్యములో అపనమ్మకమునకు లొంగిపోయారు. ఇలా జరిగినప్పుడు, తీర్పు తీర్చుచుండిన దేవుడు అగ్నిని కురిపించాడు. వారు, యూదా పాఠకులు, అబద్ధ బోధకుల మార్గమును అనుసరించినట్లయితే, వారి గతి కూడ ఇంతే. యూదా జ్ఞాపకము చేస్తూనే హెచ్చరించుచుండెను గనుక వారు సంభవనీయంగా తిరుగుబాటు చేయుచుండిన ఇశ్రాయేలీయుల ఛాయా దృష్టాంతములై యుండిరని తన పాఠకులు అర్థం చేసుకోవాలని యూదా ఆశించుట సంభావ్యమై యున్నది. వారు ఇశ్రాయేలీయుల అడుగుజాడలను అనుసరించడానికి అవకాశాలుండినవి. వారు అలా అనుసరించినట్లయితే, ఆయన పిలిచినవారిని దేవుడు “తరువాత నాశనము చేసినట్టే,” ఆయన తీర్పు తన పాఠకుల మీదికి సహితం వచ్చును.

**వచనము 6**. యూదా రెండవ ఉదాహరణమును తెలియజెప్పుతున్నాడు. దేవుని పరిశుద్ధులు ఆయన నుంచి దూరంగా తొలగిపోయినప్పుడు ఆయన వారికైనా తీర్పు తీరుస్తాడని ఆయన ఉదాహరణంగా చిత్రీకరిస్తూ, పాపము చేసిన **దేవదూతలు** సహితం దేవుని ఉగ్రతను అనుభవించారని తన పాఠకులకు గుర్తుచేస్తున్నాడు. ఇదే ఉదాహరణమును పేతురు కూడ ఉపయోగించాడు (2 పేతురు 2:4), కాని దేవుడు దేవదూతలకు తీ ర్చిన తీర్పు గూర్చి యూదా కంటె కొంచెం ఎక్కువగా విశదీకరించాడు. దేవుడు దేవదూతలకు తీ ర్చిన తీర్పు గూర్చి వారి వారి పాఠకులు అదివరకే ఎరిగియుండిరని పేతురు మరియు యూదా భావించారు. గనుక ఈ ఇద్దరు రచయితలలో ఏ ఒక్కరైనను ఇంత కంటె ఎక్కువగా వివరించాల్సిన అవసరత ఉంటుందని అనుకొనలేదు. ఏదిఏమైనా, అది కేవలము దేవుడు దేవదూతలకు తీర్పు తీ ర్చిన నిర్దిష్టమైన కాలమేమిటో పాత నిబంధనలో గాని, లేదా క్రొత్త నిబంధనలో గాని వ్రాయబడలేదని గమనింపదగ్గ ఒక విషయమై యున్నది.

అది క్రొత్త నిబంధన యుగానికి ప్రాతిపదికయైన కాలంలో దేవదూతల గూర్చి యూదులకుండిన ఊహకల్పన ఎంతో గొప్పదై యుండింది. ఈ ఊహకల్పన తరచుగా “దేవుని కుమారులు” “నరుల కుమార్తెలను వివాహము చేసికొనుట” గూర్చిన కథపై తన దృష్టిని కేంద్రీకరించింది (ఆదికాండము 6:1-4). ఈ ఊహాకల్పనలోని కొంత భాగం హనోకు అనే పేరుతో పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన మధ్యకాలంలో చేపట్టబడిన రచనలో కనుగొనబడినది (ఆదికాండము 5:21-24 చూడుము). మొదటి హనోకు అనేది దశలవారీగా చేపట్టబడిన ఒక సంకీర్ణమైన రచనయై యున్నది. దానిలోని తొలి భాగాలు క్రొత్త నిబంధనకు ముందటి శతాబ్దము నాటివై ఉన్నాయి, దానిలోని తరువాతి భాగాలు క్రైస్తవ యుగము ప్రవేశించిన తొలి శతాబ్దము నాటివై యున్నవి. యూదా పాఠకులు హనోకు 1 గ్రంథంతో పరిచయస్థులై యున్నారనేది ఆయన దాని గూర్చి తన పత్రికలో అటుతరువాత సువిదితంగా ఉల్లేఖించి చెప్పాడనే వాస్తవము ద్వారా స్పష్టమవుతుంది[2].

దేవదూతలకు దేవుడు తీ ర్చిన తీర్పును నిజమైన సమయంలో సంభవించిన ఒక సంఘటనగా అర్ధంచేసుకోవాలని యూదా ఉద్దేశించాడో లేదో తెలిసికొనడం కష్టంగా ఉన్నది. ఒక మంచి ఉపదేశకుడై యుండిన ఆయన, దేవునికి సన్నిహితంగా ఉండేవారికి సహితం ఆయన తీర్పు తీరుస్తాడనే సత్యమును ఉదాహరణంగా చిత్రీకరించడానికి యూదా ప్రజాదరణపొందిన కథలకు మరియు మిథ్యలకు ఆకర్షితుడై యుండవచ్చు. దేవుని మంచితనమును తేలికగా పరిగణించకూడదు లేదా భావించకూడదనేది ఆయన చెప్పదలచిన విషయమై యుండింది. అసలైన విశ్వాసమును విడిచిపెట్టుటలో గల అపాయం వాస్తవమైనదై యున్నది. ఏదైన ఒక విషయాన్ని ఉదాహరణంగా చిత్రీకరించడానికి ఆధునిక బోధకుడు ఒక సమకాలీన రచయితను తీసికొన్నట్లే, పాపము చేసిన దేవదూతల గూర్చి యూదా ప్రస్తావించి యుండవచ్చు. ఉల్లేఖించి చెప్పబడిన సంఘటనలు వాస్తవమైన కాలంలో జరిగాయని యూదాయైతేనేమి, ఆధునిక బోధకుడైతేనేమి ధ్వనించడంలేదు.

యూదా కల్పిత కథలను ఆధారం చేసుకొనుచుండెననే సాధ్యతను కొట్టిపారేయలేకపోగా, దేవదూతల గూర్చిన ప్రస్తావన వాస్తవంగా చరిత్రలో నుంచి తీసికొనబడిన కథల మధ్యలో పేర్కొనబడుట గమనార్హమైనదై యున్నది. స్వధర్మ భ్రష్టులైన ఇశ్రాయేలీయులు మరియు సొదొమ, గొమొఱ్ఱా పట్టణముల గూర్చిన కథను యూదా వాస్తవమైన సమయంలో సంభవించిన సంఘటనలనుగా తీసికొని యున్నట్లయితే, దేవుడు దేవదూతలకు తీ ర్చిన తీర్పును ఆయన భిన్నంగా ఎంచాడని అనుకోడానికి హేతువేదియు లేదు. ఇంతేగాక, దేవదుతలకు సంబంధించిన అతిక్రమము యొక్క స్వభావమును ఆయన పూర్తిగా నిర్దిష్టంగా తెలియజెప్పుచుండెను. వారు **తమ ప్రధానత్వమును నిలుపుకొనలేదు**. దేవదూతలు దేవుని వార్తాహరులై యున్నారు; వారు ఆయనకు సన్నిహితంగా ఉంటారు. దేవదూతలు దేవునితో సన్నిహిత సంబంధంగల సహచరులై యున్నారని చెప్పుకొనడం బహుశా అతిశయోక్తి కాకపోవచ్చు. ప్రస్తుతం చర్చింబడుతున్న దేవదూతలు ఒక ప్రత్యేకార్హతగల స్థానమును కలిగియుండిరి, కాని అట్లయినను **తమ నివాస స్థలముతో** వారు తృప్తిపడలేదు. దేవదూతలు, ఏదెను తోటలోని ఆదాము హవ్వల వలె (ఆదికాండము 3:5), వారు దేవుని వలె కావాలనే విషయాన్ని తీవ్రమైన ఆకాంక్షగా చేసుకున్నారనేది దాని ధ్వనింపైయున్నట్టు అగుపిస్తుంది. దేవదూతలు మాత్రమే కాదు కాని మానవుల పాపమునకు సహితం గర్వమే మూల కారణమై యున్నట్టు అగుపిస్తుంది.

దేవదూతలు తిరుగుబాటు చేసిన కాలమేది? అప్పటి పరిస్థితులేమిటి? బైబిలు తెలియజెప్పడం లేదు. అట్లయినప్పటికిని, బైబిలు మౌనం వహిస్తున్నంత మాత్రాన అది ఊపిరాడనీయని ఊహాగానమేమీ కాదు. పాపము చేసిన దేవదూతలలో సాతాను ఒకడనేది, వాస్తవానికి వారిలో ఒక నాయకుడనేది, దాదాపుగా ఒక సాంప్రదాయికమైన పిడివాదమయ్యింది. సాతాను గూర్చి యూదా ఏమియు చెప్పడం లేదు. సాతాను మూలము గూర్చిన బోధ యూదా పత్రికలోనైతేనేమి బైబిలులో మరెచ్చోటనైతేనేమి సరిపడునంతగా తెలియజెప్పబడలేదు. బహుశా వాడు వాని "నివాస స్థలంతో" సంతృప్తిపడని ఒక దేవదూత అయియుండవచ్చు; కాని యూదా యొక్క అంశము సాతాను అయినట్లయితే, **మహా దినమున జరుగు తీర్పు వరకు కటిక చీకటిలో నిత్యపాశములతో ఆయన బంధించి భద్రము చేసెనని** యూదా చెప్పడం వింతైన విషయంగా ఉన్నది. సాతాను బంధింపబడి యున్నట్టు

అగుపించదు. వాడు ఈ లోకంలో, ప్రత్యేకించి విశ్వాసులు నివసించుచుండు చోట్లలో, చాలా శక్తిమంతుడును, అత్యంత చురుకైనవాడును అయియున్నట్టు అగుపిస్తున్నాడు.

సాతాను మూలము మరియు దేవదూతల పనుల్లో మనము ప్రదర్శించు ఆసక్తి మనము యూదా చెప్పుతున్న విషయంపై నున్న మన దృష్టిని కోల్పోవునట్లు చేయకూడదు. దేవదూతలు, దేవునికి అత్యంత సన్నిహితంగా ఉండినవారు సహితం, వారు పాపము చేసినప్పుడు (అది ఎప్పుడెప్పుడు చేసిన, ఏ పరిస్థితులలో చేసినా) దేవుని చేత తీర్పు తీర్చబడిరని ఆయన తన పాఠకులకు గుర్తుచేయుచుండెను. పాపము చేసిన దేవదూతలను దేవుడు "మహా దినమున జరుగు తీర్పు వరకు బంధించి భద్రము చేసియున్నట్లయితే," దేవుని నుంచి దూరంగా తొలగిపోవు క్రైస్తవులను "మహా దినమున జరుగు తీర్పు వరకు" బంధించి యుంచునని ఏ ఒక్కరైనను సందేహించనవసరం లేదు. స్వధర్మ భ్రష్టత్వం వలన కలిగే అపాయము గూర్చి యూదా తన పాఠకులను హెచ్చరించుచుండెను.

కటికచీకటిలో కనిపించు అగ్ని గూర్చి ఊహించుకొనడం కష్టతరంగా ఉంటున్నది, కాని చీకటి (మత్తయి 8:12; 25:30) మరియు అగ్ని (మత్తయి 5:22; 13:42) మిళితమైయున్న రూపకాలంకారములతో దేవుడు దుర్మార్గులకు తీర్చు తీర్పును యేసు నివేదించాడు. వారి బంధకములు "నిత్యమైనవై యుండినవనియు" వారు "కటికచీకటిలో ఉండిరనియు" చెప్పుతూ, దేవుడు పాపము చేసిన దేవదూతలకు తీ ర్చిన తీర్పు యొక్క తీవ్రతను యూదా నొక్కిక్కాణించాడు. దేవుడు దేవదూతలను ఇంత తీవ్రంగా తీర్పు తీ ర్చినట్లయితే, యూదా ఎదుర్కొనిన భక్తిహీనులైన బోధకులకు ఆయన నిశ్చయంగా తీర్పు తీర్చుననేది దీని ధ్వనింపై యున్నది. వారికి తీర్చబడు తీర్పు కనీసం దేవదూతలకు తీర్చబడిన తీర్పు ఉండినంత తీవ్రమైనదై యుంటుంది.

**వచనము 7**. దేవుడు **సొదొమ, గొమొఱ్ఱా పట్టణములకు** తీ ర్చిన తీర్పు ఆదికాండము 19వ అధ్యాయంలో వర్ణింపబడి యున్నది. అది "నామక్రియా వాచకముల రూపనిష్పత్తులకు ఉదాహరణము" అని రిచర్డ్ జే. బౌక్హ్యామ్ పలికిన మాటలను ఈ పట్టణముల నాశనము అరువుతెచ్చుకొనుచున్నదై యున్నది.[3] పరిశుద్ధ బైబిల్ ఈ పట్టణములను వ్యతిరేకార్థకమైన రీతిలో గాక మరేవిధంగాను ఎన్నడును నివేదించడం లేదు (ఉదాహరణ ద్వితీయోపదేశకాండము 29:23; యెషయా 1:9; యిర్మీయా 23:14; మత్తయి 10:15 చూడుము). దేవుని తీర్పునకు గురైనవి ఈ రెండు పట్టణములు మాత్రమే కాదు, కాని వాటి **చుట్టూర ఉండిన పట్టణములు** సహితం అని సూచించడానికి యూదా ఆదికాండము 19:24, 25 వచనములను అనుసరించాడు. అద్మా మరియు సెబోయీము వీటిలోని రెండు పట్టణములై యున్నవని ద్వితీయోపదేశకాండము 29:23 గుర్తించుచున్నది (హోషేయ 11:8 చూడుము). మరొక పట్టణం, సోయరు, లోతు చేసిన విన్నపమునుబట్టి నశింపజేయబడక విడిచిపెట్టబడింది (ఆదికాండము 19:19–22).

"సొదొమ, గొమొఱ్ఱా పట్టణములు" ఉండిన స్థలమేదో తెలియదు, కాని ఈ పట్టణస్థుల గూర్చిన యూదుల సాంప్రదాయాలు మరియు వాస్తవాలనుబట్టి, అవి ఇప్పుడు మృత సముద్రము చేత కప్పబడిన లోయలోని దక్షిణ కొనలో ఉండినవి. ఈ స్థలంలో వేడి వేడిగా పొగలు కక్కుతుండు నీటి బుగ్గలు మరియు లవణముల నిక్షేపములనుబట్టి ఆధునిక కాలంలో వీటిని సందర్శించడానికి పర్యాటకులు తరచుగా వచ్చుచుందురు. ఐగుప్తు,

అలెగ్జాంఁడ్రియాలో రచన చేయుచుండిన ఒక యూదుడు, క్రీస్తు పుట్టుకకు కొంత కాలమునకు మునుపు, సొదొమ, గొమొఱ్ఱా పట్టణములపై దేవుడు తీ ర్చిన తీర్పు యొక్క పరిణామమై యుండిందని అతడు నమ్మిన విషయాన్ని వర్ణించాడు. అచ్చటి నేలయే, ఎప్పటికీ మలినము చేయబడిందని ఆయన ధ్వనించాడు. ఆయన మాటలు ఇలా ఉన్నాయి: "వాటి దుర్మార్గతను సూచించు నిదర్శనం యింకా నిలిచియున్నది: ఎడతెరిపిలేకుండా పొగలను వెళ్లగ్రక్కు నిరుపయోగకరమైన నేల, పండ్లుగా ఫలించని కాయలు కాసే వృక్షములు, అపనమ్మకమును ప్రదర్శించు ఆత్మకు ఒక స్మారక చిహ్నంగా నిలిచియున్న ఉప్పు స్తంభం."[4] ఈ మాటలు మృత సముద్రమునకు దక్షిణముగా నున్న ఆ ప్రాంతము గూర్చి న్యాయసమ్మతమైన నివేదికయై యున్నవి. క్లుప్తంగా చెప్పుకుంటే, ఈ కాలములో ఉండిన లోతు మరియు అబ్రాహాము గూర్చి మనకు తెలియుచున్న కొంచెము సమాచారము, ఈ పట్టణములకు సంబంధించిన సాంప్రదాయికమైన స్థానమును సమంజసమైన దానిగా చేస్తుంది, కాని ఇంతకు మించి చెప్పుకొనడం అపాయకరమే ఔతుంది.[5]

ఇంతకు మునుపటి రెండు ఉదాహరణములను పోలినవి గాక (అరణ్యములో సంచరించుచుండిన ఇశ్రాయేలు ప్రజలు మరియు దేవదూతలు), సొదొమ పట్టణ వాసులు దేవునితో కలిగియుండగల ధన్యకరమైన సంబంధంలో నుంచి తొలగిపోయారు. ఇంద్రియలోలతతో కూడిన విచ్చలవిడితనము దేవుని ఉగ్రతగా, **నిత్యాగ్ని దండనగా** పరిణమిస్తుందనే హెచ్చరికను జారీ చేయడానికి మాత్రమే యూదా సొదొమ మరియు గొమొఱ్ఱా పట్టణములను గుర్తుంచుకున్నాడు. గొమొఱ్ఱా పట్టణ పురుషులు **పరశరీరానుసారులు** (*sarkos heteras*) - ఇదే పదజాలము అక్షరార్థముగా "ఇతర శరీరము" లేదా బహుశా "భిన్నమైన శరీరము" అని అనువదింపబడవచ్చు – అవుతున్నారని ఆయన వారిని నిందించాడు. ఈ పదజాలము యొక్క అర్థవివరణను కనీసం రెండు విధాలుగా చెప్పుకొనవచ్చు. మొదటిది, సొదొమ పట్టణం లోనికి ప్రవేశించి లోతునకు అతిథులుగా మారిన ఇద్దరు పరదేశులు, వాస్తవమునకు, దేవదూతలై యుండిరి. యూదా దీనికి ముందటి వచనంలో పాపము చేసిన దేవదూతల గూర్చి ప్రస్తావించాడు. బహుశా సొదొమ పురుషులు "పరశరీరానుసారులయ్యారు" అనంటే వారు దేవదూతలతో లైంగిక సంబంధము కలిగియుండుటకు వెదకి యుందురు.[6] ఇలా అర్థం చేసుకొనడానికి సాధ్యమే, కాని అది ఇలా జరిగినదై యుండదు.

రెండవదిగా, సొదొమ పట్టణ పురుషులు పుంమైథునమును అభ్యసించుచుండిరి. ఇది ఎక్కువ సంభవనీయమైన అర్థమై యున్నది. "పరశరీరానుసారులు" అనేది ఇతర పురుషులతో లైంగిక సంబంధం కలిగియుండాలని ఆశించిన పురుషుల గూర్చిన ప్రస్తావనయై యున్నది. లోతు యొద్ద ఉండిన అతిథులు దేవదూతలై యుండిరనుటకు సొదొమ పట్టణ పురుషుల యొద్ద ఎటువంటి సూచనయైనను లేకుండినదని స్పష్టమవుతుంది. ఈ అతిథులు దేవదూతలై యుండినందు వలన కాదు, కాని వారు పురుషులై యుండినందు వలన, సొదొమ పట్టణ పురుషులు వారితో లోతు ఇంటిలో లైంగిక సంబంధం కలిగియుండ నాశించారు. దేవుడు మనుష్యులలో పెట్టిన లైంగిక కోరికను సొదొమ పట్టణ పురుషులు వక్రీకరించారు.

వివాహము మరియు సంబంధిత అంకిత భావము సందర్భములో అభివ్యక్తము చేయబడుచున్న విషయం, అనగా మానవులు లైంగిక అనుభూతుల కొరకు కలిగియున్న

సామర్థ్యము, దేవుడు తన సృష్టిజాలమంతటికి ఇచ్చిన మంచి వరములలో ఉన్నది. ఏది ఏమైనా, పురుషులు పరపురుషులతో లైంగిక సంబంధము కలిగియుండవలెనని కోరుకొనుట వారికది "పరశరీరానుసారులై యుండుట" అవుతుంది. సృష్టిజాలమంతయు సృజింపబడిన క్రమమునకు ఇది పరస్పరం విరుద్ధమైనదై యున్నది. అందుచేతనే యూదా ఇంతటి పరుషమైన భాషను ప్రయోగించాడు.

ఆదికాండము 19వ అధ్యాయంలోని కథలో, గిబియా పట్టణ పురుషుల కథతో (న్యాయాధిపతులు 19) సమష్టి పోలికలుగల అనేక విషయాలున్నాయి. ఇందుకు పరస్పరం విరుద్ధమైన విషయాలు సాధికారంతో చెప్పుకొనబడుచున్నప్పటికిని, పాత నిబంధనలోనైతేనేమి (లేవీయకాండము 20:13), క్రొత్త నిబంధనలోనైతేనేమి (రోమీయులకు 1:26, 27; 1 కొరింథీయులకు 6:9) పుంమైథునం ఖండింపబడింది. సొదొమ పట్టణ పురుషులు దేవునికి విరోధంగా వారి లైంగిక వక్రీకరణముతో పాపము చేయుట వలన మాత్రమే కాదు, కాని వారు దౌర్జన్యపూరితులైన పురుషులై యుండినందు వలన దోషులయ్యారు. వారు పరదేశులను లోతుఇంటిలో మానభంగం చేయాలని ఆశించారు. వారి దౌర్జన్యపూరితమైన ప్రవర్తన గూర్చి యూదా ఏమియు చెప్పడం లేదు. ఆయన సొదొమ పట్టణస్థుల **అశ్లీలమైన అవినీతిపై** తన దృష్టిని కేంద్రీకరిస్తున్నాడు. సొదొమ పట్టణ పురుషులు వారి దుర్నీతిమయమైన విధానాల్లో యూదా ఎదుర్కొన్న అబద్ధ ప్రవక్తలవంటివారై యుండిరి.

**ఆ ప్రకారముగానే** అనే పదజాలము కొంచెం కష్టం కలిగిస్తుంది ఎందుకనగా "వీరు" (*toutois*) అనే సర్వనామమునకు ముందున్న అంశము స్పష్టంగా లేదు. "వీరు" ఇనే పదం ఎవరిని సూచిస్తుంది? సొదొమ మరియు గొమొఱ్ఱా పట్టణముల గూర్చిన వ్యక్తిత్వారోపణమై యున్నదా? విషయం ఇదే అయినట్లయితే ఈ సర్వనామము స్త్రీలింగములో ఉండవలసి యుంటుంది. గ్రీకు భాషలో "పట్టణము" అనే పదము స్త్రీలింగ సర్వనామమై యున్నది, కాని "వీరు" అనే సర్వనామము పుంలింగమై యున్నది. "వీరు" అనే పదమునకును సొదొమ గొమొఱ్ఱా పట్టణములకును సంబంధమును జోడించడానికి గ్రీకు వ్యాకరణ రీత్యా నిర్మింపబడిన వాక్యము కష్టం కలిగించుచున్నది.

అలాగైతే, "వీరు" అనేది దీనికి ముందటి వచనములోని దేవదూతల గూర్చిన ప్రస్తావనయై యున్నాదా? ఇదే నిజమైనట్లయితే, 6వ వచనంలో ఉన్నట్టు, "తమ ప్రధానత్వమును నిలుపుకొనని దేవదూతలు" వ్యభిచరించిన మరియు "పరశరీరానుసారులైన" దోషులై యుండిరని యూదా చెప్పెడివాడే. యూదా 6వ వచనములోని దేవదూతలు ఆదికాండము 6:1, 2లో చెప్పబడినట్లు "నరుల కుమార్తెలలో" తమకు మనస్సువచ్చిన స్త్రీలను వివాహము చేసికొనిన "దేవుని కుమారులు" అయినట్లయితే, ఇదొక సాధ్యత అవుతుంది. ఆదికాండము 6వ అధ్యాయంలోని "దేవుని కుమారులు" లైంగిక సంబంధమైన పాపముల విషయంలో దోషులై యుండిరని స్పష్టమవుతుంది. ఏది ఏమైనా, యూదా భావము ఇదే అయినట్లయితే, ఆయన ప్రయోగిస్తున్న భాషలో గల అతి సూక్ష్మమైన భేదములను తన పాఠకులు అతి చాకచక్యంతో అర్థంచేసుకోవాలని ఆయన ఆశించియుండును. ఈ "దేవుని కుమారులు" "నిత్యపాశములతో" బంధింపబడి భద్రము చేయబడుట గూర్చిన సంగతి ఎలా వున్నా, దేవుడు వారికి విధించిన ఏ శిక్ష గూర్చియైనను ఆదికాండం 6వ అధ్యాయం తెలియజెప్పడం లేదు.

"వీరు" అనేది సొదొమ, గొమొఱ్ఱా పట్టణములను గాని లేదా, 6వ వచనంలోని దేవదూతలను గాని సూచించనట్లయితే, అది యూదా 4వ వచనంలో పరిచయము చేయబడిన "భక్తిహీనులైన వారిని" సూచించుచున్నదవుతుంది. యూదా మాటలను ఇలా అర్థం చేసికొనడం ఉత్తమమైన విధానమై యున్నది. ఆలాగైతే, ఇందులోని అవగాహన ఇలా వుంటుంది: "వీరు (సొదొమ పట్టణ పురుషులు) వీరి వలనే (అబద్ధ బోధకుల వలెనే), అశ్లీలమైన అవినీతితో విచ్చలవిడిగా తిరిగారు."

## అబద్ధ బోధకుల గూర్చిన వర్ణన (8-13)

**[8]అటువలెనే వీరును కలలు కనుచు, శరీరమును అపవిత్రపరచుకొనుచు, ప్రభుత్వమును నిరాకరించుచు, మహాత్ములను దూషించుచు ఉన్నారు. [9]అయితే ప్రధానదూతయైన మిఖాయేలు అపవాదితో వాదించుచు మోషేయొక్క శరీరమునుగూర్చి తర్కించినప్పుడు, దూషించి తీర్పుతీర్చ తెగింపక - ప్రభువు నిన్ను గద్దించును గాక అనెను. [10]వీరైతే తాము గ్రహింపని విషయములనుగూర్చి దూషించువారై, వివేకశూన్యములగు మృగములవలె వేటిని స్వాభావికముగా ఎరుగుదురో వాటివలన తమ్మునుతాము నాశనముచేసికొనుచున్నారు.**
**[11]అయ్యో వారికి శ్రమ. వారు కయీను నడిచిన మార్గమున నడిచిరి, బహుమానము పొందవలెనని బిలాము నడిచిన తప్పుత్రోవలో ఆతురముగా పరుగెత్తిరి, కోరహు చేసినట్టు తిరస్కారము చేసి నశించిరి. [12]వీరు నిర్భయముగా మీతో సుభోజనము చేయుచు, తమ్మునుతాము నిర్భయముగా పోషించుకొనుచు, మీ ప్రేమవిందులలో దొంగ మెట్టలుగా ఉన్నారు. వీరు గాలిచేత ఇటు అటు కొట్టుకొనిపోవు నిర్జల మేఘములుగాను, కాయలు రాలి ఫలములు లేక, రెండు మారులు చచ్చి వేళ్లతో పెళ్లగింపబడిన చెట్లుగాను, [13]తమ**
**అవమానమను నురుగు వెళ్లగ్రక్కువారై, సముద్రముయొక్క ప్రచండమైన అలలు గాను, మార్గము తప్పితిరుగు చుక్కలుగాను ఉన్నారు; వారకొరకు గాఢాంధకారము నిరంతము భద్రము చేయబడి యున్నది.**

పాత నిబంధన మరియు రెండు నిబంధనల మధ్యకాలంలో రచింపబడిన యూదు రచనల నుంచి ఉదాహరణలను తీసుకుంటూ, యూదా అబద్ధ బోధకుల గూర్చిన తన నిరసనను ముందుకు కొనసాగించాడు. పైగా, వారి బోధల గూర్చి నిర్దిష్టమైన దేనినైనను ఆయన ఎన్నడు సంబోధించలేదు. వారు దురహంకారులై యుండిరి. ఆత్మ సంబంధమైన అధికారుల పట్ల వారికి ఎప్పుడూ అమర్యాదే. వారు అజ్ఞానులైయుండి దిద్దుబాటుకు ప్రతిస్పందించలేదు. వారు సహేతుకమును, ఇంద్రియగ్రాహ్యమును గల మనుషుల కంటె ఎక్కువ అడవి జంతువుల వంటి వారై యుండిరి. బహుశా యూదా తలంపుల్లో ఉండినవారు ఆత్మసంబంధమైన విషయాలలో లోతులేనివారై లేదా ఎటువంటి అవగాహనయైనా ఏమాత్రమును లేనివారై యుండవచ్చు. వారి బోధల పర్యవసానముల యందు ఆసక్తిపరుడై యుండినంతగా, వారు బోధించిన విషయాలలో యూదా ఆసక్తిపరుడై యున్నట్టు అగుపించుచుండలేదు. వారి అపవిత్రమైన ప్రవర్తన మరియు ఇటువంటి ప్రవర్తనను ప్రోత్సహించుట గూర్చి వారు బోధించిన విషయాలు అతనిని అంతగా కలవరపరచలేదు.

వారు చివరకు, ప్రజలకు ఏమి ఇవ్వజాలకపోయారో దానినే వాగ్దానం చేసారు (2 పేతురు 2:19 చూడుము).

**వచనము 8**. దీనికి ముందటి వచనములో అబద్ధ బోధకులను పరోక్షంగా ప్రస్తావించిన మీదట, యూదా తన సావధానమును ఇప్పుడు సూటిగా వారి మీదికే మళ్లిస్తున్నాడు. ఆయన ఇంతకు క్రితమే పేర్కొనిన మూడు ఉదాహరణములలోని అంతర్భావములను వెలికి తీస్తున్నాడు. దేవుడు దుర్మార్గులకు తీర్చు తీర్పు గూర్చి గతంలో చెప్పబడిన ఉదాహరణముల నుంచి అబద్ధ బోధకులు ఏమియు నేర్చుకొనలేదు. వారు, నమ్మకముంచని ఇశ్రాయేలీయులు, తమ ప్రధానత్వమును నిలుపుకొనని దేవదూతలు, మరియు సొదొమ గొమొఱ్ఱా పట్టణముల పురుషులు ప్రదర్శించిన అవిధేయతను సూచించుచుండిన అదే విధానములను కొనసాగించారు.

అబద్ధ బోధకుల గూర్చి **కలలు కనుచు** అని చెప్పబడుతున్న విషయం వారి తిరుగుబాటులో ఎలా పొసగుతుందో నిర్ణయించడం కష్టమే. ఈ పదమును "రోతపుట్టించు కలలు కనువారు" అని అనువదిస్తూ KJV భాషాంతరము దీనిని స్పష్టం చేయడానికి ప్రయత్నిస్తున్నది, కాని KJV భాషాంతరములోని "రోతపుట్టించే" అనే మాట ఇదే భావము నిచ్చుచున్నట్లయితే, "కలలు కనుట" (*enupniazomai*) అని అర్థమిచ్చు గ్రీకు పదములో లైంగిక దుర్నీతిని సూచించునది ఏమియు లేదు. యూదాను వ్యతిరేకించుచుండినవారు, వారు చేయాలని ఉద్దేశించుచుండిన తప్పుడు పనుల గూర్చి "కలలు కనుట" ద్వారా తమంతట తాము విచ్చలవిడిగా అనుభవించుచుండినంత బలముగా తమ మనస్సులను దుర్నీతి మీద – లైంగిక దుర్నీతి అని చెప్పుకొనవచ్చు – నిలిపి యుంచారు అని KJV సూచిస్తుంది. ఈ సందర్భంలో, "మంచముల మీద పరుండి మోసపు క్రియలు యోచించుచు దుష్కార్యములు చేయువారిని" మీకా ప్రవక్త వర్ణిస్తున్న విషయం గుర్తుకొస్తుంది (మీకా 2:1).

యూదాను వ్యతిరేకించుచుండినవారు, వారు కంటున్న కలలను దేవుడే వారికి చూపిస్తున్నాడని సాధికారంతో చెప్పుకొనడం ద్వారా వారి సిద్ధాంతములను మరియు వారి దుర్నీతిని సమర్థించుకొనుచుండిరనేది యింకా ఎక్కువ సాధ్యమగు భావమై యున్నది. ఇదే నిజమైనట్లయితే, KJVలో చేర్చబడిన "రోత పుట్టించు" అనే మాట విషయాన్ని గందరగోళం చేస్తుంది J. N. D. కెల్లి చెప్పుతున్న దాని ప్రకారం, "తన్మయత్వమును తాండవింపజేయు దర్శనములను వారు అనుభవిస్తున్నారు, లేదా అనుభవిస్తున్నారని సాధికారపూర్వకంగా చెప్పుకుంటూ, వీటి ఆధారంగా వారి సిద్ధాంతములను మరియు అభ్యాసములను సమర్థించుకొనుచుండుటనుబట్టి" యూదా అబద్ధ బోధకుల విషయంలో "కలలు కనుచు" అని చెప్పుతున్నాడు.[7] కెల్లి దాదాపుగా సరిగానే చెప్పినట్టున్నది.

మనఃకల్పితమైన అనుభవాల గూర్చి సాధికార ప్రకటనలు చేయడం, శ్రోతల నమ్మకమును సంపాదించుకొనడానికి మరియు వారి సాధికార ప్రకటనల పట్ల విశ్వసనీయతను ఆపాదించడానికి ఆధునిక మరియు ప్రాచీన అబద్ధ బోధకుల చేత ప్రయోగింపబడుచుండిన ఒక సామాన్య పద్ధతై యుండింది. ఇదే విషయం క్రొత్త నిబంధనలో మరొక చోట కూడ అగుపిస్తుంది. తన సొంత దర్శనములకును, "మిక్కిలి శ్రేష్ఠులైన అపొస్తలులు" తమంతట తామే సాధికారపూర్వకంగా చెప్పుకొనుచుండిన దర్శనములకును

మధ్య గల తారతమ్యమును పౌలు చూచాడు (2 కొరింథీయులకు 12:1–4; చూడు 2 కొరింథీయులకు 11:5; 12:11; NIV). కొలస్సీ సంఘమును బెదిరించువారు, చూచారని సాధికారంతో చెప్పుకొనుచుండిన "దర్శనముల" విషయంలో స్థిరులై యుండిరి (కొలస్సయులకు 2:18–19). మొత్తం మీద, అబద్ధ బోధకుల గూర్చి చెప్పబడుతున్న "కలలు కనుచు" అనే విషయంలో ఇది ఉత్తమమైన వివరమై యున్నది. NASB అనువాదం, "కలలు కనుట ద్వారా కూడ" అనే పదజాలంలో స్వల్ప విరామ చిహ్నాలను బహు చక్కగా గుర్తుపెట్టుచున్నది. శరీరాశలను మించినది కాని విషయాన్ని సమర్థించడానికి వారు ఉపయోగించిన విధానాల్లో, అబద్ధ బోధకులు "కలలు కనుట" కనీసం ఒక విధానమై యుండింది. వారి కలల చేత సమర్థించడానికి వారు సాధికార్‌తో చెప్పినదానితో నిమిత్తము లేకుండా, వారి ప్రవర్తన సొదొమ పట్టణ పురుషులలో గమనింపబడిన అదే ప్రవర్తనయై యుండిందని యూదా గూఢిపర్చుచున్నాడు.

అబద్ధ బోధకులు, ఒక ప్రక్క **శరీరమును అపవిత్రపరచుకొనుచున్నారు**, మరొక ప్రక్క, **ప్రభుత్వమును నిరాకరించుచున్నారని** చెప్పబడింది. ఈ పదజాలములు *men* మరియు *de* అనే పదజాలముతో గ్రీకులో బహు దగ్గరగా ముడిపడి యున్నవి. ఈ సందర్భంలోని యూదా వర్ణన 2 పేతురు 2:9–10లోని వర్ణనకు చాలా దగ్గరగా నున్నది. "ప్రభుత్వమును నిరాకరించుట" మరియు **మహిమలను దూషించుట**, ఒక్కటిగా అర్థంచేసికొనబడవలసి యున్నది. ఈ రెండును అబద్ధ బోధకుల దురహంకారమును ఉదాహరణంగా చిత్రీకరిస్తున్నాయి.

"మహిమలను దూషించుచు" అని యూదా చెప్పుతున్న మాటలు, అనువాదం అర్థమిస్తున్న దాని కంటె కొంచెం తక్కువ స్పష్టంగా ఉన్నాయి. సంబంధిత గ్రీకు భాగము 2 పేతురు 2:9–10కి సమానాంతరమైనదిగా నున్నది. ఇంకా ఎక్కువ అక్షరార్థంతో అనువదింపబడినప్పుడు, "మహాత్ములను దూషించుచుండిరని" ఆయన చెప్పుచుండెనని అర్థమిస్తుంది NASB, అనేకమైన ఇతర భాషాంతరీకరణములతో పాటు, ఈ "మహాత్ములు" అనే పదం దేవదూతలకు సంబంధించిన అధికారములను సూచిస్తుందని అర్థంచేసుకుంటుంది, కాని ఇది ఇదే అర్థమై యుండనవసరం లేదు. 2 పేతురు పత్రికపై చేయబడిన వ్యాఖానములలో, "మహాత్ములు" అనే పదమును సంఘ అధికారులుగా అర్థం చేసికొనడం ఉత్తమమని మేము తర్కించాము. అధికారముతో మాటలాడిన అపొస్తలులు మరియు ఇతరులు, ఈ పాఠాంతరములో, "మహాత్ములు" అయియుండిరి. ఇతర పర్యాలోచనలతోపాటు, దేవదూతల దూషణ అబద్ధ బోధకుల ఉద్దేశాలను ఎలా పెంపొందిస్తుందో అర్థం చేసికొనడం కష్టంగా ఉంటుంది. యూదా చెప్పుచుండిన సంఘములకు సంబంధించిన "ప్రభుత్వము" క్రీస్తుకు ప్రతినిధులై యుండినవారి చేతుల్లో, ప్రత్యేకించి, అపొస్తలుల హస్తాల్లో ఉండింది. (అదనపు సమాచారము కొరకు, 2 పేతురు 2:9–10పై గల వ్యాఖ్యానము చూడుము.)

**వచనము 9.** ప్రధాన దూతయైన **మిఖాయేలు**, క్రొత్త నిబంధనలో ఇచ్చోట మరియు ప్రకటన 12:7లో పేరుతోపాటు పేర్కొనబడ్డాడు. ఇచ్చట మాత్రమే అతడు **ప్రధాన దూత** అని పిలువబడుతున్నాడు. "ప్రధాన దూత" అనే పదం ఇచ్చోట మరియు 1 థెస్సలొనికయులకు 4:16లో కనబడుతుంది. దేవదూతలకు సంబంధించిన వ్యక్తి

మిఖాయేలు అనే పేరు కలిగి, "ప్రధానాధిపతి" అని పిలువబడుచూ, దానియేలు గ్రంథంలో ముమ్మారు పేర్కొనబడి యున్నాడు (10:13, 21; 12:1). ఈ నామము "దేవుని పోలిన వాడెవడు?" అని అర్థమిస్తుంది. నామధేయముగల బైబిలులోని ఇతరమైన మరొక దేవదూత గబ్రియేలు మాత్రమే (దానియేలు 8:16; 9:21; లూకా 1:19, 26), అయితే మూడవ దేవదూత, రఫాయేలు, తోబిత్ అని పిలువబడు అప్రామాణిక గ్రంథము యందంతటను అగుపిస్తుంటాడు.[8] "గబ్రియేలు" అనగా "దేవుని బలపరాక్రమములుగలవాడు" అనియు, "రఫాయేలు" అనగా "దేవుడు స్వస్థపర్చాడు" అనియు అర్థం.

మిఖాయేలు **మోషే యొక్క శరీరమును** గూర్చి **అపవాదితో** తర్కించుట గూర్చిన కథ పాత నిబంధనలో అగుపించదు. విషయం ఇద్దియున్నట్లయితే, ఈ కథను యూదా దేని ఆధారంగా పేర్కొంటున్నాడో అని మనము అబ్బురపడవచ్చు. ఈ కథ బైబిల్‌లో లేకపోవుట మాత్రమే కాదు. అది ప్రాచీన ప్రపంచంలో యూదా పత్రికకు ముందు ఊపిరిపోసుకొని నిలిచియుండిన ఏ గ్రంథంలోనూ లేదు. ఏది ఏమైనా, మోషే యొక్క శరీరమును గూర్చి ప్రధాన దూతయైన మిఖాయేలు అపవాదితో పోరాడుట గూర్చిన కథ రెండు నిబంధనల మధ్య కాలంలో రచింపబడిన గ్రంథం, మోషే భావన (the Assumption of Moses) లో నుంచి వచ్చిందని నమ్మిన కొందరు ఆది గ్రంథకర్తలుండిరి. ఇరవై ఒకటవ శతాబ్దము దృష్టికోణంలో చూచినట్లయితే, నిజముగా యూదా ఈ కథను ఇదే గ్రంథంలో నుంచి తీసుకున్నాడో లేదో తెలిసికొనడం కష్టమే.

శీర్షికలేకుండిన రచనలోని కొంత భాగం, అందులో గల విషయాల విరముల ఆధారంగా, "మోషే నిబంధన" (Testament of Moses) అని ఎక్కువ కచ్చితంగా పిలువబడేది ప్రాచీన కాలములలో నుంచి నిలిచియుండిందనే విషయం నిజమే.[9] ఇలా నిలిచియుండిన "మోషే నిబంధన" మరియు "మోషే భావన" ఒకటే అని కొందరు చెప్పుచుందురు. "మోషే నిబంధన" పూర్తి కాలేదు, కాని అన్ని పరిస్థితులకు తట్టుకొని నిలిచియుండిన భాగంలో మోషే యొక్క శరీరమును గూర్చి మిఖాయేలు దూత అపవాదితో పోరాడుట గూర్చిన విషయం గ్రంథస్థం చేయబడలేదు. "మోషే భావన" అనే రచన బ్రతికి బయటపడిన అదే అసంపూర్ణమైన పనై యుంటుందని ఒకరు కచ్చితంగా చెప్పజాలరు. చివరకు, ఈ కథ ఆరంభమయ్యిందో స్పష్టంగా తెలియడంలేదని మనము ఒప్పుకొనాల్సి ఉంటుంది. అదృష్టవశాత్తు, యూదాకు మూలాధారమేమైయుండిందో మనకు సరైన, చాలినంత సమాచారం లేకపోయినప్పటికిని, అది అతడు చెప్పుచున్న వివరాన్ని తగ్గించదు.

అపవాది మిఖాయేలునకును మధ్య సంభవించిన సంఘటన గూర్చి యూదా పరోక్షంగా పేర్కొనుచున్న ఉల్లేఖనము ఇతర ప్రశ్నలను లేవదీస్తుంది. ఇటువంటి ఉదంతము వాస్తవంగా సంభవించిందా? మోషే శరీరము గూర్చి ఏదో ఒక సందర్భంలో అపవాదికిని మిఖాయేలునకును వివాదం తలెత్తినదా? విశాలమైన విషయం, బైబిలు గ్రంథకర్తలు చరిత్రకు అపాదిస్తున్న సాక్ష్యమునకు సంబంధించినదై యున్నది. ఈ సంఘటనను యూదా పరోక్షంగా ప్రస్తావించుచున్నాడు గనుక, అది నిజమైన కాలంలో సంభవించిన సంఘటనయై యున్నదనేది దాని అర్థమై యుండాల్సిన అవసరమున్నదా?

ఈ ప్రశ్నలు ముఖ్యమైనవై ఉన్నాయి ఎందుకనగా అవి "ప్రేరేపణ" అని మనము చెప్పుకునే విషయంపై, మరియు బైబిల్‌లో గ్రంథస్థం చేయబడిన చరిత్రను మనము

అర్థంచేసుకునే విధానంపై వాటి ప్రభావం చూపిస్తున్నాయి. బైబిల్‌లోని వృత్తాంతములన్నీ కూడ అవి తెలియజెప్పుచుండు విషయాలు లేదా సంఘటనలు నిజమైన కాలంలో ఉన్నవి ఉన్నట్టుగా సంభవించిన వాటి వర్ణనలై ఉన్నాయని పరిగణింపబడాల్సిన పనిలేదనే విషయం స్పష్టమౌతుంది. ఉదాహరణ "ఒక మనుష్యుడు యెరూషలేము నుండి యెరికో పట్టణమునకు దిగి వెళ్లుచు దొంగల చేతిలో చిక్కెనని" యేసు చెప్పాడంటే (లూకా 10:30), ఆయన మాటల్లో చరిత్రాత్మకమైన ఒక రికార్డుకు అవసరమగు అలంకారార్థములకు సంబంధించిన వివరాలన్నీ ఉన్నాయి. ఏది ఏమైనా, ఆయన పలికిన మాటలు ఒక పమానములోని భాగమై ఉన్నాయని సందర్భం స్పష్టం చేస్తుంది. ఉపమానము, దాని స్వభావమునుబట్టి, సమంజసమైన సన్నివేశమును వర్ణిస్తుంది, కాని చరిత్రతో సంబంధం కలిగియున్నదని సాధికారంతో చెప్పదు. న్యాయాధిపతుల గ్రంథంలో, గిద్యోను కుమారులలో ఒకడు, యోతాము, షెకెము నుంచి వచ్చినవారికి ఒక నీతి ప్రధానమైన కథను వినిపించాడు. "చెట్లు తమ మీద రాజును ఒకనిని అభిషేకించుకొనవలెనను మనస్సు కలిగి బయలుదేరినవని" అతడు వారికి చెప్పాడు (న్యాయాధిపతులు 9:8). ఈ సంఘటన నిజమైన కాలంలో జరిగిందని యోతాము చెప్పుచుండలేదు. అతడు షెకెము ప్రజలు ప్రవర్తించుచుండిన విధానము గూర్చిన విషయాన్ని వివరించడానికి నీతి ప్రధానమైన కథా శైలిని ప్రయోగించాడు.

నిజమైన చరిత్రలో సంభవించిన సంఘటనలను ఒక వృత్తాంతం వర్ణిస్తుందో లేదో, సందర్భం నిర్ణయించాల్సి ఉన్నది. మోషే యొక్క శరీరమును గూర్చి మిఖాయేలు మరియు అపవాదికి మధ్య ఏర్పడిన వివాదం విషయంలో, అసలైన సంఘటనలు వర్ణింపబడుతున్నాయో లేదో పాఠకుడు నిర్ణయించుకోగలునట్లు సహాయం చేయగల వివరము సందర్భంలో చాలా తక్కువగా ఉన్నది. ఏది ఏమైనా, మోషే శరీరమును గూర్చిన వివాదం యూదాకును అతని పాఠకులకును సుపరిచితమైన ఒక కల్పనాకథయై యుండిందని సూచింపబడుట నిర్హేతుకమైన విషయం కాదు. తన పాఠకులకు తెలియజెప్పావలెనని యూదా ఆశించుచుండిన విషయం, అది నిజముగా జరిగిన ఒక సంఘటన యొక్క నివేదనయై యుండుటపై ఆధారపడలేదు. అదొక కల్పనాకథయైనా లేక చరిత్రయైనా, యూదా చెప్పదలచిన విషయాన్ని ఉదాహరణంగా చిత్రీకరించడానికి కథ తోడ్పడింది. యూదా చేత వర్ణింపబడుతున్న సంఘటన నిజమైన కాలములో సంభవించిన సంఘటనయై యున్నదో లేదో అనే విషయంలో క్రైస్తవులు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేయవచ్చు. ఈ కథ పాత నిబంధనలో చెప్పబడలేదనేది మాత్రం తర్కమును తలదన్నుతున్న సంగతై యున్నది.

యూదా ప్రజాదరణ పొందిన పాండిత్యమును ప్రయోజనకరంగా ప్రయోగించినా లేక చరిత్రలో సంభవించిన ఒక సంఘటనను పరోక్షంగా ఉల్లేఖించినా, విషయం ఒక్కటే. ఈ సందర్భంలో, ఆయన చెప్పుతున్న సంగతి యొక్క సక్రమత ఆ సంఘటన చరిత్రలో సంభవించుటపై ఆధారపడదు. బైబిలు సంబంధమైన బోధల సక్రమత సూటిగా సంబంధిత సంఘటనల చరిత్రాత్మక లక్షణము నుంచి తలెత్తు ఇతర సందర్భాలున్నాయి. ఇందుకొక క్షేమకరమైన నియమమున్నది: బైబిలు గ్రంథకర్త తెలియజెప్పుచుండు విషయం వాస్తవంగా సంభవించిన సంఘటనలపై ఆధారపడినదై యున్నప్పుడు, అది చరిత్రకే ఒక సాక్ష్యమై యున్నదని బైబిల్ పాఠకుడు పరిగణించవలెను. మరొక ప్రక్క తెలియజెప్పబడుతున్న విషయం యొక్క సక్రమత ఆ యా సంఘటన సంభవించుటపై ఆధారపడుట లేదని తెలిసినప్పుడు,

గ్రంథకర్త చరిత్రకు సంబంధించిన విషయాన్ని సాధికారంతో చూపించుచుండకపోవచ్చు.

యూదా అల్పమైన దాని నుంచి అధికమైన దానికి అనే విధానంలో ఒక తర్కమును ప్రయోగించాడు, అయితే సంబంధిత వ్యతిరేకార్థకం దీనిని అస్పష్టం చేస్తుంది. ఇందులోని అవగాహన ఇలా ఉన్నది: **అపవాదికి విరోధంగా ఒక బలమైన తీర్పును ప్రకటించడానికి** ప్రధాన దూతయైన మిఖాయేలు నిరాకరించినట్లయితే, "వారికి అర్థంకాని విషయాలను దూషించడానికి" అబద్ధ బోధకులు యింకెంత ఎక్కువగా నిరాకరించాల్సి ఉంటుంది? **ప్రభువు నిన్ను గద్దించునుగాక** అని ఆయన పలికాడు. ఇటువంటి నడత మిఖాయేలుకు సముచితమైనదైనట్లయితే, అదే పని మర్త్యులు చేసినట్లయితే వారు కూడ వివేకులనబడుదురు.

**వచనము 10.** క్రైస్తవ సందేశమును రాజీపర్చడానికే ప్రయత్నించినవారికి ఖండించు విషయంలో పేతురు వలెనే, యూదాకు కూడ ఎటువంటి నిర్బంధం లేకుండింది. స్పష్టంగా అగుపిస్తున్న ధిక్కారంతో ఆయన వారిని **వీరైతే** అని ప్రస్తావిస్తున్నాడు. 8వ వచనంలో, "అటువలెనే వీరును" అని ఆయన చెప్పాడు. 12వ వచనంలో, "వీరు . . . దొంగ మెట్టలుగా ఉన్నారు" అంటున్నాడు.

వారు సంఘ శ్రేయస్సు నిమిత్తము నాయకత్వం వహించడానికి దేవుడిచ్చిన అధికారముగల వారిని "దూషించుచున్నారని" 8వ వచనంలో యూదా ఇదివరకే వీరి గూర్చి చెప్పాడు. ఒకరిని "దూషించుట" అనగా వారి గూర్చి తిరస్కారయుతంగా మాట లాడుటయని అర్థం ఈ లెక్క చొప్పున దూషింపబడుచున్నవాడు దేవుడైనట్లయితే, అది "దేవదూషణ"గా పరిగణించబడుతుంది. "వారికి అర్థంకాని విషయాలపై వీరు దూషణతో కూడిన మాటలు కుమ్మరిస్తున్నారు" అని NEB అనువదిస్తుంది. వీరు **వారికి అర్థంకాని విషయాలను దూషిస్తున్నారు** అని NASB చెప్తుతుంది.

వారు స్వయంగా విధించుకున్న వారి అజ్ఞానము మరియు స్వయంగా అభినందిస్తున్న అజ్ఞాతిక్రమము వారి విచ్చలవిడితనముతో కూడిన విధానములకు తండ్రియై యుండెను (వచనము 4). "వీరైతే" అనే ఆలోచనలు మరియు వారు క్రీస్తు బోధలకు కలుగజేయుచుండిన హాని చేత యూదా మనస్సులో ఎంతో కలకలం సృష్టింపబడింది, గనుక అతని వాక్యము ఏ ఉద్దేశము లేకుండానే అపార్థం చేసుకొనబడింది; అతడు తన తలంపును దాని పోకడ మధ్యలోనే మార్చేసాడు. NIV భాషాంతరీకరణము యూదా మాటల్లో గల ప్రగాఢ వాంఛను చేపట్టి, ఈ వచనంలోని చివరి భాగాన్ని ఇలా అనువదిస్తుంది, "... వారు స్వతఃస్సిద్ధంగా అర్థంచేసుకునే విషయాలు, హేతుబద్ధంకాని మృగముల వలెనే – అవే వారిని నాశనము చేస్తున్న విషయాలై ఉన్నాయి."[10]

"ఈ మనుష్యులు కలిగియుండిన" ఇటువంటి తెలివి బొత్తిగా మృగములకుండు సహజమైన స్థాయిలో ఉండిందని యూదా ఆరోపిస్తున్నాడు. వారి సొంత మనుగడ మరియు వారి సొంత ప్రగల్భాలు వారు చేయుచుండిన పనుల వెనుక ఉండిన ప్రచోదన శక్తులై యుండినవి. అంతమాత్రమే కాదు, కాని అబద్ధ బోధకులు, "తాము గ్రహింపని" విషయాలను ప్రకటించారు. చర్చింపబడు విషయం క్రీస్తు అయినప్పుడు, సువార్తను ఆలింగనము చేసికొనుట వలన కలిగిన గ్రహింపునకు ఒక స్థాయి ఉంటుందని యూదా సూచిస్తున్నాడు. ఒక చేప నీటిలో జీవించుచుండు విధంగానే క్రైస్తవులు క్రీస్తునందు

జీవిస్తుంటారు. ఇందుకు తారతమ్యంగా, అబద్ధ బోధకులు శారీరక పరిధిలో జీవించుచుండిరి. క్రీస్తునందు జీవించుచుండుట అంటే, శీతాకాలము కొరకు దాని దవడ సందులో ఆహారము నిలువ వుంచుకొను ఎలుక జాతికి చెందిన ఒక ప్రాణి నీటిలో నివసించుట అంటే ఏమిటో ఎరిగియుండు మేరకు మాత్రమే వారు గ్రహించగలిగారు. నీటిలో నివసిస్తే ఎలా వుంటుందో అని అర్థంచేసికొనగోరువాడు, నీటిలో నివసించాల్సిన అవసరత ఎలా వుంటుందో, అలాగే క్రీస్తు అనుగ్రహించు సమాధానమును మరియు ఆయన తన ప్రజల కోసం వ్యవస్థీకరించిన జీవిత విధానమును అర్థంచేసికొనగోరువాడు, క్రీస్తునందుండాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. "వీరు" సాధికారంతో చెప్పిన విషయాలతో నిమిత్తం లేకుండా చూచినట్లయితే, వారు క్రీస్తును వెంబడించుచుండినవారు కారని తెలుస్తుంది. ఈ హేతువునుబట్టియే, వారు గ్రహింపులేనివారై యుండిరి.

క్రైస్తవులు ఆత్మ సంబంధమైన సంగతులను క్రీస్తునందు విశ్వాసముంచని వారు తెలిసికొనజాలని స్థాయిలో అర్థం చేసుకుంటారనే విషయాన్ని యూదా వలెనే, పౌలు కూడ కంఠోక్తిగా ప్రకటిస్తున్నాడు. ఈ విషయం కొరింథీయులకు వ్రాయబడిన మొదటి పత్రికలో తలెత్తుతుంది, "ప్రకృతి సంబంధియైన మనుష్యుడు దేవుని **ఆత్మ** విషయములను అంగీకరింపడు, అవి అతనికి వెఱ్ఱితనముగా ఉన్నవి; అవి ఆత్మానుభవము చేతనే వివేచింపదగును, గనుక అతడు వాటిని గ్రహింపజాలడు" (1 కొరింథీయులకు 2:14). యూదా కూడ ఇదే తీరులో తర్కించాడు. వీరు, క్రీస్తునెరిగినవారు కారని ఆయన చెప్పుచున్నాడు. వారు **సహజ ప్రవృత్తిపై** ఆధారపడ్డారు గనుక వారు కేవలము విధి నిర్వాహక విధానంలో జీవించారు. వారు **వివేకశూన్యములగు మృగముల** వలె ఉండిరి. క్రైస్తవుల హితము కోసమే ఉద్దేశింపబడినవని వారు సాధికారముతో చెప్పుచుండిన అవే విషయాలు క్రైస్తవులను దేవుని నుంచి వేరు చేసాయి. అబద్ధ బోధకుల బాట చివరకు ఎక్కడికి దారి తీయనై యుండిందో, యూదాకు ఎటువంటి సందేహమైనను లేకుండింది. **వాటి వలన వారు తమ్మును తాము నాశనము చేసికొందురనే** విషయాన్ని తన పాఠకులు గుర్తెరుగవలెనని అతడు ఆశించాడు. అదే నాశనము దిశగా అతని సహోదర సహోదరీలు వారిని వెంబడించవచ్చునేమో అని యూదా అందోళన చెందుచుండెను గనుకనే అతడు ఒక వైపు అంత కర్కషంగాను మరొక వైపు అంత స్పష్టంగాను రచించాడు (వచనములు 3, 4).

**వచనము 11**. తన వ్యాఖ్యమును యూదా కొనసాగిస్తున్నాడు. **అయ్యో, వారికి శ్రమ!** అంటున్నాడు. దేవునికి విరోధంగా తిరుగుబాటు చేసిన ఇతరుల వలె, వారు ప్రభువు యొక్క ఆగ్రహపూర్వకమైన తీర్పును ఎదుర్కొన్నారు. ఆయన ఇంతకు మునుపు చేసినట్లే, తాను చెప్పదలచిన విషయాన్ని విదితంగా చెప్పడానికి యూదా పాత నిబంధనలో నుంచి మూడు ఉదాహరణములను తీసుకుంటున్నాడు. (1) అబద్ధ బోధకులు **కయీను నడిచిన మార్గమున** నడుచుండిరి. (2) వారు **బిలాము నడిచిన తప్పు త్రోవలలో** ఆతురముగా పరుగెత్తిరి. (3) దీనికి తోడుగా, ఏదైన విషయం లేదా పరిస్థితి దేవునికి వ్యతిరేకమైనదై యుండినప్పటికిని తమ సొంత మహిమనే వెదకుచుండిన ఇతరుల వలె, వీరు **కోరెషు చేసినట్టు తిరస్కారము చేసి** నాశనమగుదురు. ఇంతకు మునుపు యూదా అతనిని వ్యతిరేకించుచుండినవారిని మూడు గుంపులతో పోల్చాడు: నమ్మకపోయిన ఇశ్రాయేలీయులు, తిరుగుబాటుతనముగలవారై యుండిన దేవదూతలు, మరియు సొదొమ పట్టణ మనుష్యులు (వచనములు 5–7). ఇంకా

పాత నిబంధనలో నుంచే ఉదాహరణములను తీసుకుంటూ. యూదా తన సావధానమును యింకా మూడు ఉదాహణముల వైపు మళ్లిస్తున్నాడు. ఇదివరకటి ఉదాహరణములను గుంపులకు సంబంధించినవై ఉన్నాయి: ఇశ్రాయేలీయులు, దేవదూతలు, మరియు సొదొమ పట్టణ పురుషులు. ఈ వచనంలోని ఉదాహరణములు దేవుని చేత తీర్పు తీర్చబడినవారికి సంబంధించినవై ఉన్నాయి.

దేవుని తీర్పు ఆయనను వ్యతిరేకించుచుండిన వారిని ఉద్దేశించినదై యుండినదని తర్కించడానికి యూదా ఈ మూడు ఉదాహరణములను ఎంపిక చేసుకొనడంలో కనీసం మూడు హేతువులున్నాయి. మొదటిది, యూదాకును తన పాఠకులకును సుపరిచితమై గ్రంథం తాలూకు సాంప్రదాయిక శైలిలో ఈ మూడు కూడ భాగమై యుండవచ్చు. విషయం దుర్మార్గులకు సంబంధించినదైనప్పుడు, ఈ మూడు కూడ పురాతన ఉదాహరణములై యుండవచ్చు. రెండవదిగా, యూదా నిర్దిష్టమైన ఏ హేతువునుబట్టికాక వీటిని క్రమరహింతగా ఎంపిక చేసుకొనియుండవచ్చు. బైబిలులో నున్న ఇటువంటి అనేకమైన ఉదాహరణముల నుంచి ఇవి యూదా తలంపులను తట్టియుండవచ్చు. మూడవదిగా, యూదా ఎదుర్కొనుచుండిన నిర్దిష్టమైన బోధకులకు సందర్భోచితమైనవిగా వర్తింపజేయడానికి వీటిలో ఏదో ఒక వింతైన విషయం ఉండియుండవచ్చు. వారు దేవునికి విరోధంగా ప్రదర్శించుచుండిన అవిధేయతా స్వభావము యూదాను వ్యతిరేకించుచుండినవారి అవిధేయతా క్రమంలో ఉండియుండవచ్చు.

యూదా ఎదుర్కొనుచుండిన అబద్ధ బోధకుల విషయంలో కయీనును సమంజసమైన ఉదాహరణముగా చేయడానికి వారిలో "కయీను నడిచిన మార్గము" గూర్చినది ఏమైనా ఉండిందా? కయీను కథ – అతని తిరుగుబాటు మరియు వాడు చేసిన నేరం యొక్క పర్యవసానములు – ఆదికాండము 4వ అధ్యాయంలో ఉన్నది. కయీను తన సహోదరుని యెడల ఆగ్రహము చెందినవాడైన తరువాత, దేవుడతనికి ప్రత్యక్షమయ్యాడు. కయీను కోపం విషయంలో దేవుడు సున్నితమైనవాడై యుండెను. ఆయన వాని పట్ల జాలిని కనుపరుస్తూ వానితో మాటలాడాడు. వాని కోపం గూర్చి దేవుడు వానిని అడిగాడు, కాని కయీను కోపం సమర్థింపబడదగినది కాదని దేవుడు స్పష్టంచేసాడు. ఆ తరువాత ఆయన, "నీవు సత్క్రియ చేసిన యెడల, తలనెత్తుకొనవా? సత్క్రియ చేయని యెడల, వాకిట పాపము పొంచియుండును; నీ యెడల దానికి వాంఛ కలుగును, నీవు దానిని ఏలుదువు" అన్నాడు (ఆదికాండము 4:7). దీని తరువాత ఒక సరళమైన వాంగ్మూలము వస్తుంది. అందులో, "కయీను తన తమ్ముడైన హేబెలుతో మాటలాడెను" అని వ్రాయబడియున్నది (ఆదికాండము 4:8). కయీను దేవునితో సలిపిన సంభాషణను తన తమ్ముడైన హేబెలుతో చెప్పినట్లు స్పష్టమవుతుంది. బహుశా ఈ ఇద్దరు అన్నదమ్ములు వాదోపవాదములు చేసుకొని యుందురు, అయితే దీని గూర్చి సూటిగా ఏమియు చెప్పబడలేదు. ఏది ఏమైనా, వారు పొలములో ఉండిరనియు, కయీను తన తమ్ముడైన హేబెలును హతమార్చాదనియు తరువాతి మాటలు మనకు తెలియజెప్పుచున్నవి.

క్రొత్త నిబంధన కాలము నాటి యూదులు కయీను కథకు బహుగా ఆకర్షితులయ్యారు. యూదా పాఠకులలో అధికసంఖ్యాకులు లేదా అందరూ క్రీస్తునంగీకరించిన యూదులై యుండినట్లయితే, కయీను గూర్చి యూదులలో ఉజ్జాయింపుగా ఏర్పడిన కొన్ని అభిప్రాయాల

గూర్చి వారికి పరిచయం ఉండియుంటుంది. ఉజ్జాయింపైన ఊహాగానాలే గాక, దేవుని చేత నచ్చజెప్పబడటానికి కయీను ఉన్ముఖుడై యుండలేదనే విషయం ఆదికాండములోని ఉదంతం ద్వారా స్పష్టమవుతుంది. అబద్ధ బోధకుల వలె, దేవుని సహనశీలమైన ప్రోత్సాహాన్ని అతడు తోసిపుచ్చాడు. అపవాదికి విరోధంగా వానిని దూషించి తీర్పు తీర్చడానికి ప్రధాన దూతయైన మిఖాయేలు ఇష్టపడలేదు (వచనము 9). యూదా పత్రికలో పేర్కొనబడిన వ్యతిరేకులు అపొస్తలిక అధికారముగలవారికి విరోధంగా ఎటువంటి నిర్బంధమైనను లేకుండా అడ్డువేసారు. వారు మిఖాయేలు మాదిరిని అనుసరించడానికి బదులుగా, దేవుడు వారికిచ్చిన నిర్దేశనమును కొట్టివేస్తూ, వారి సొంత ఇష్టాయిష్టాలను మొండిగా వెంబడిస్తూ వారు కయీను మార్గములో నడిచారు. కయీను గూర్చిన ఉదాహరణము యాదృచ్ఛికమైనది కాదు. కయీను ప్రవర్తన పత్రిక రచయితయైన యూదా ఆయనను వ్యతిరేకించుచుండినవారి గూర్చి చెప్పిన విషయాలకు తగినట్టే ఉన్నది.

"బిలాము" ఒక కిరాయి ప్రవక్తయై యుండెను. ఇతని గూర్చి ఇంత కంటె ఎక్కువ తెలిస్తే బాగుండేదని ఆశిస్తున్నాము. అతడు ఏమని పిలువబడ్డాడు? అతడు ఎటువంటివాడై యుండెను? దేవుని పక్షాన అతడు ప్రజలతో మాటలాడుటకు దేవుడతనిని ఏర్పరచుకొనడానికి అర్హమైనవి అతనిలో కొన్ని మంచి గుణలక్షణాలుండినవనేది విదితమవుతుంది. మొత్తంమీద, బిలాము కథ సంఖ్యాకాండము 22–24 అధ్యాయాల్లో కనబడుతుంది. మోయాబు దేశ రాజు అతనికి ప్రాముఖ్యత నిచ్చి అతనిని గుర్తించినప్పుడు ఈ ప్రవక్త ముగ్ధుడైపోయాడు. బాలాకు ఒక ఘనమైన బృందాన్ని మరియు ఒక గొప్ప ఉదారమైన బహుమానాన్ని పంపించాడు. ప్రవక్త ఉబలాటపడిపోయాడు. వచ్చినవారితో కూడ వెళ్లాలని ఆశించాడు, కాని అతడు దేవుని దాసుడై యుండెను. గనుక దేవుడతనితో, "నీవు వారితో వెళ్లకూడదని" చెప్పాడు (సంఖ్యాకాండము 22:12).

బాలాకు పంపిన బృందము ప్రవక్తయైన బిలాము ఊగిసలాడిపోయిన తీరును అతనికి తెలియజెప్పి యుందురు. గనుక మోయాబు దేశ రాజు ఇంతకు మునుపటి కంటె ఇప్పుడు యింకా ఎక్కువ ఘనులైనవారితో కూడ, యింకా ఎక్కువ డబ్బును పంపించాడు. ఈ వార్తాహరులతో కూడ వెళ్లాలని బిలాము బహుగా ఆశించాడు. నిజానికి దేవుడు, "వెళ్లి, నీవు చేయాలని నిర్ధరించుకున్న దానిని చేయుమని" అతనికి సెలవిచ్చాడు. "బిలాము నడిచిన తప్పు త్రోవ," వేలం పాటలో అందరి కంటె ఎక్కువ పాట పాడినవానికి దేవునినే అమ్మివేసుకునేంత పని చేయడానికి అతడు ఇష్టపడుటయై యుండింది.

పరిస్థితులు తారుమారైనట్టుగా, బిలాము దీవెన వచనమును ప్రకటించాడు, ఇశ్రాయేలుపై శాప వచనము పలుకలేదు, కాని బిలాము మొత్తానికే విఫలుడు కాలేదు. తన సొమ్మునకు తగినంత ప్రతిఫలం బాలాకునకు లభించింది. అటుతరువాత, మోయబు స్త్రీల యెడల ఇశ్రాయేలీయులు ప్రదర్శించిన సౌమ్యమైన ప్రవర్తన గూర్చి వారితో మోషే ఇలా మాటలాడాడు, "ఇదిగో, బిలాము మాటనుబట్టి, పెయోరు విషయములో ఇశ్రాయేలీయుల చేత యెహోవా మీద తిరుగుబాటు చేయించినవారు, వీరు కారా? అందుచేత యెహోవా సమాజములో తెగులు పుట్టియుండెనుగదా" (సంఖ్యాకాండము 31:16; ప్రకటన 2:14 చూడుము). ఇశ్రాయేలీయులు పాపము చేయునట్లు వారిని కాముక క్రీడల ద్వారా ఎలా ఉచ్చులో చిక్కించుకోవాలో బిలాము మోయాబీయులకు చూపించాడు.

బిలామును గూర్చిన ఉదాహరణ, కయీను ఉదాహరణము వలె, యూదా ఎదుర్కొనుచుండిన అబద్ధ బోధకుల విషయంలో సముచితమైనదై యుండింది.

వ్యక్తిగత తిరుగుబాటును గూర్చి యూదా ఉల్లేఖించి చెప్పిన మూడు ఉదాహరణములలో, పేతురు కూడ బిలాము గూర్చి మాత్రమే పేర్కొన్నాడు (2 పేతురు 2:15). యూదా పత్రికలో ఈ ప్రవక్త అబద్ధ బోధకులు ప్రదర్శించిన రెండు లక్షణాలను పంచుకుంటున్నాడు. మొదటిది, అతని ఆలోచన మేరకు, మోయాబు ఇశ్రాయేలును కాముక క్రీడలు మరియు విగ్రహారధాన లోనికి ఆకర్షితులను చేసింది. బిలాము వలె, అబద్ధ బోధకులు ప్రజలను విచ్చలవిడితనముతో కూడిన విధానముల లోనికి మరులుగొల్పారు. రెండవదిగా, బిలాము యొక్క తొలి ఆసక్తి అతని కొరకు పంపబడిన సొమ్ము మీద ఉండింది. అతని వలెనే, అబద్ధ బోధకులు దేవుని మహిమ కంటె ఎక్కువగా వారి సొంత మేలు లేదా ప్రయోజనం విషయమే ఎక్కువ ఆందోళన చెందుచుండిరి. పేతురు మరియు యూదా కూడ బిలాము కిరాయి ప్రవక్తయై యుండెనను అభియోగమును అతనిపై మోపారు. అదే విధంగా, అబద్ధ బోధకులు దేవుని ప్రజలను వారి సొంత లాభార్జన కోసం దోపిడీ చేయుచుండిరి. యూదా బిలామును ఒక యాదృచ్ఛికమైన ఉదాహరణముగా మనస్సుకు తెచ్చుకున్నాడా? నిశ్చయంగా లేదు! ఆయన ఎదుర్కొనుచుండిన అబద్ధ బోధకులు బిలాము నడతను అనుసరించారు.

ఇది ఇలా వుండగా, బిలాము కిరాయి ప్రవక్తయని యూదా అతనిపై మోపుతున్న అభ్యారోపణ, దేవుని రాజ్యములో పనిచేయువారికి భౌతిక చేయూతను సమకూర్చుటకు విరోధమైన అభ్యారోపణ కాదనే విషయాన్ని మనము గమనించాల్సి వున్నది. క్రీస్తును ప్రకటించడంలో వారి శాయశక్తులా పూర్తికాలం ప్రయాసపడినవారు వారిని గౌరవించుచుండిన విశ్వాసుల నుంచి పూర్తి మద్దత్తు పొందారనేది క్రొత్త నిబంధనలో స్పష్టంగా కనబడుతున్నది (1 కొరింథీయులకు 9:3–14; 1 తిమోతి 5:17, 18). ఏది ఏమైనా, దేవుని రాజ్యములో పూర్తి కాలము సేవచేయువాడు ఒక ఎలక్ట్రీషియన్ లేదా ఒక వైద్యుడు పనిచేసినట్లు జీతం కోసం పనిచేయడు. అతడలా చేసినట్లయితే, అతడు కూడ కేవలము ఒక జీతగాడే అవుతాడు. అతడు దేవుని కొరకు పనిచేస్తున్నాడు గనుక దేవునికే ఉత్తరవాదియై యున్నాడు.

“కోరాహు” మోషే మరియు అహరోనులకు ఇయ్యబడిన యాజకత్వంలో పాలు లభించనందు వలన మనస్సు కలతచెందిన లేవీయుడై యుండెను. కోరహు గూర్చిన కథ సంఖ్యాకాండము 16:1–11లో ఉన్నది. కోరహు తనతో సహకరించు కొందరు మిత్రులను కనుగొన్నాడు, గనుక వారి అండదండలతో మోషే నాయకత్వాన్ని సవాలు చేసాడు. వారందరు కలిసి మోషే అహరోనుల యొద్దకు వెళ్లి, “యెహోవా సంఘము మీద మిమ్మును మీరు ఏల హెచ్చించుకొనుచున్నారు?” అని సాధికారంతో ప్రశ్నించారు (సంఖ్యాకాండము 16:3). వారు విసిరిన సవాలుకు సమాధానంగా, “తన మందిర సేవ చేయుటకు యెహోవా మిమ్మును తన యొద్దకు చేర్చుకొనుటయు, మీరు సమాజము ఎదుట నిలిచి వారు చేయవలసిన సేవ చేయునట్లు ఇశ్రాయేలీయుల దేవుడు ఇశ్రాయేలీయుల సమాజములో నుండి మిమ్మును వేరుపరచుటయు, మీకు అల్పముగా కనబడునా?” అని మోషే పలికాడు (సంఖ్యాకాండము 16:9). కోరహు, కయీను మరియు బిలామువలె, తన స్వాతిశయము దేవుని మహిమను తగ్గించునట్లు కోరుకున్నాడు. దేవుని మార్గములకు బదులుగా, వారి

సొంత విధానములనే అనుసరించడానికి ముందడుగువేసిన దురహంకారంతో కూడిన వారి సొంత ఇష్టమే, యూదా మనముందుంచుచున్న ఈ మూడు ఉదాహరణములను ఒకే కోవలో ఉంచుతున్న విషయమై యున్నది. కయీను, బిలాము, మరియు కోరహుల వలెనే, అబద్ధ బోధకులను గర్వము, దురహంకారము, మరియు స్వచిత్తము మొదలగు లక్షణములు వారిని వర్ణించాయి. అబద్ధ బోధకుల విషయంలోని దేవుని తీర్పు ఎంతో నిశ్చయమైనదై యుండింది గనుక, వారు కోరహు చేసినట్టు తిరస్కారము చేసి **నశించిరని** యూదా చెప్పుచున్నాడు.

**వచనము 12.** అబద్ధ బోధకులు అహంకృతులు మరియు ధైర్యస్థులునై యుండిరి. దేవుడంటే వారికి భక్తిభావము లేదు, సరికదా దేవుని తీర్పు గూర్చి వారు ఎన్నడూ ఆలోచించరు. యూదా గమనార్హమైన రూపకాలంకారములతో తన విరోధులపై దోషారోపణ చేయుచున్నాడు. ఈ రూపకాలంకారములలో కొన్ని నేడు మనము ఆశించునంత స్పష్టంగా లేవు. యూదాను NASB అర్థంచేసుకొనుచున్నట్టుగా, అబద్ధ బోధకులు **దొంగ మెట్టలై** యుండిరని యూదా చెప్పుతున్నాడు. NASB భాషాంతరీకరణము వెనుక నున్న *spilas* అనే గ్రీకు పదము క్రొత్త నిబంధనలో ఇచ్చట మాత్రమే ప్రయోగింపబడింది. ప్రాచీన గ్రంథకర్తలు ఈ పదమును రెండు భిన్నమైన అర్థాలతో ప్రయోగించారు. ఈ పదము కొన్ని పర్యాయములు నీటి తలానికి కొద్దిగా పైనగాని కింద గాని ఉండే రాతి లేదా గులకరాళ్ల లేదా ఇసుక గట్టును, అలల మూలాన కంటికి కనబడని గట్టును – అనగా మెట్ట అని మరొక మాటలో చెప్పుకొనబడు దానిని – సూచించింది. ఈ పదమును యూదా ఇదే తలంపుతో ప్రయోగించినట్లయితే, అబద్ధ బోధకులు వేషధారులై యుండిరని చెప్పుతున్నాడని అర్థమవుతుంది. వారు నివేదించిన అపాయము ఎంతో ఎక్కువ తీవ్రమైనదై యుండింది ఎందుకనగా వారు తమ దుష్ట రూపకల్పనలను కంటికి కనబడకుండా ఉంచారు, లేదా కనీసం అవి ఏ మాత్రమును హాని కలిగించనివిగా అగుపించునట్లు చేయడానికి వారు వాటికి మారువేషం వేసారు. బహుశా యూదా మనకు తెలియజెప్పాలని ఆశిస్తున్న విషయం ఇదే అయియుంటుంది. ఏది ఏమైనా, మరొక సాధ్యత కూడ ఉన్నది.

కొన్ని పర్యాయాలు *spilas* అనే గ్రీకు పదము ఏదో ఒక విధమైన “మచ్చ” లేదా “కళంకము” అని అర్థమిస్తుంది. KJV, NIV, మరియు NRSV భాషాంతరీకరణములు ఈ పదమును ఇదే జాతివాచక అవగాహనతో అర్థంచేసుకుంటున్నాయి. “దొంగ మెట్టలు” అనుటకు బదులుగా KJV, “మీ ప్రేమ విందులలో వీరు మచ్చలై ఉన్నారు” అని చెప్పుతుంది. “మీ ప్రేమ విందులలో వీరు కళంకమై యున్నారని” NIV అనువదిస్తుంది. “మీ ప్రేమ విందులలో వీరు కళంకములై యున్నారని” NRSV రాస్తుంది. ఈ పదము యొక్క అర్థం ఇదే అయినట్లయితే, అబద్ధ బోధకులు గంపలోని మురిగిపోయిన యాపిల్ పండ్ల వలె ఉన్నారని యూదా చెప్పుతున్నట్టు అర్థమవుతుంది. క్రైస్తవులు వారి ప్రేమ విందులను ఇంద్రియలోలత మరియు భక్తిహీనమైన విషయాలకు అనువైన మార్గములుగా మల్చుకొనునట్లు వారిని మరులుగొల్పుట ద్వారా అబద్ధ బోధకులు సంఘంలో నెలకొని యుండిన చక్కని సహవాసమును మలినము చేసారు.

ఈ పదము రెండు విధాలుగా అర్థమీయవచ్చునని మనము చూస్తున్నట్టుగా, ఏ అర్థం వర్తింపజేయడం సముచితమవుతుందో నిర్ణయించుకొనడంలో సందర్భం కొంచెం కష్టం కలిగిస్తుంది. ఏది ఏమైనా, ఒక ఓడను విధ్వంసం చేయగల అలల మాటున దాగియున్న

రాళ్ల కుప్ప గూర్చి ఒకడు ఆలోచిస్తున్నట్లయితే, యూదా ఈ రెండు అభిప్రాయాలను తెలియజెప్పాలని ఆశించుచుండవచ్చు. అబద్ధ బోధకులు దొంగ మెట్టలు మరియు కళంకములై యుండిరని వారిని నిందించు ఒక పదాన్ని యూదా ఉద్దేశపూర్వకంగా ఎంపికచేసుకొని యుండవచ్చు. అబద్ధ బోధకులు వారి అసలు రంగును దాచిపెట్టియుందురు. ఇలా చేయడం వలన, వారు దేవుని ప్రజల పేరు ప్రఖ్యాతులకు ఇతర విధానములలో కలిగించలేనంతటి మరి ఎక్కువ కళంకమును కలిగించియుందురు. యూదా పాఠకులు అబద్ధ బోధకులను స్పష్టంగా అర్థంచేసుకున్నట్టు అగుపించుటలేదు ఎందుకనగా ఈ అబద్ధ బోధకులు వారి అసలు రంగును అసత్య నటనలతో వారి ముందు నివేదించారు.

క్రైస్తవులు సహవాస విందుల కొరకు ఒక చోట చేరి సహవసించు సందర్భాలలో క్రైస్తవ్యము పుష్పించి, విరివిగా వికసిస్తుందని ఒకడు ఎంతైనా ఆశిస్తాడు. అది విశ్వాసులు ఈ విందులను **ప్రేమ విందులు** అని సంబోధించారు. ప్రభుభోజనము "ప్రేమ విందు"నకు సమానమైనది కాదు, అయితే ఈ రెండింటి నడుమ ఎంతో కొంత సంబంధం ఉన్నట్టు అగుపిస్తుంది కొన్ని సంఘాలలో క్రైస్తవులు ప్రభుభోజన సంస్కారమును ఆచరింపక మునుపు ప్రేమ విందులో పాల్గొన్నారని విదితమవుతుంది (1 కొరింథీయులకు 11:17-22; 2 పేతురు 2:13పై గల వ్యాఖ్యానము చూడుము). క్రైస్తవ సహవాస కొరకు కేటాయింపబడిన ఈ అవకాశములను అబద్ధ బోధకులు వారి నీతిబాహ్యమైన సిద్ధాతములను విస్తరింపజేసుకొనుటకు ఉపయోగించుకొనుచుండిరి. వారి నడత విషయంలో వారు సిగ్గులేనివారై యుండిరి. దేవుని యెడల వారికి గౌరవము, మర్యాద లేదు, క్రీస్తు శరీరము అనగా, సంఘమును కట్టవలెను లేదా బలముగా బలపర్చవలెనను ఆసక్తి ఏ మాత్రమును లేదు. **వీరు నిర్భయముగా మీతో సుభోజనము చేయుచు, తమ్మునుతాము నిర్భయముగా పోషించుకొనుచు, మీ ప్రేమ విందులలో** దొంగ మెట్టలుగా **ఉన్నారని** యూదా రాస్తున్నాడు. *Poimaino* అనే గ్రీకు పదము, "పోషించుకొనుచు" అని NASB అనువదిస్తున్న క్రియా పదమై యున్నది. ఇదే పదమును యింకా కొంచెం ఎక్కువ అక్షరార్థంగా తీసుకున్నట్లయితే, "గొఱ్ఱెల కాపరి పాత్ర వహించుట" అని అర్థమిస్తుంది. "తమ్మును తాము పోషించుకొనుచు" అనడానికి బదులుగా, "తమ్మును తాము మాత్రమే పోషించుకొను గొఱ్ఱెలకాపరులు" అని NIV అనువదిస్తుంది.

దేవుని ప్రజలను గొఱ్ఱెల కాపరివలె కాయుట సాహసోపేతంతో కూడిన కార్యమై యున్నది. ఆయన రాజ్యములో పరిచారకుడై యుండుటను మించిన గొప్ప హోదా మరొకటి లేదని యేసు సెలవిచ్చాడు (లూకా 22:25, 26). మంచి గొఱ్ఱెల కాపరి తన మందను కాయును, కాని గొఱ్ఱెల కాపరులందరు సేవచేయుటకే వారి హోదాను ఉపయోగించుకొనరు. యూదా ఎదుర్కొనుచుండిన బోధకులు గొఱ్ఱెల కాపరుల ఉడుపులను ధరించియుండిరి, కాని వారు గొఱ్ఱెల కాపరుల పాత్రను వహించలేదు. దేవుని జనులను నడిపించాల్సిన బాధ్యతను తమంతట తామే చేపట్టడంలోను, ఆ తరువాత తమ సొంత ఆకలిని సంతృప్తిపర్చుకోడానికి వారి హోదాను ఉపయోగించుటలోను వారు మొదటివారు కారు. పాత నిబంధనలో, "కాపరులు నా గొఱ్ఱెలను విచారింపరు, తమ కడుపు మాత్రమే నింపుకొందురు గాని గొఱ్ఱెలను మేపరని" దేవుడు ప్రవక్తయైన యెహెజ్కేలు ద్వారా మాటలాడాడు (యెహెజ్కేలు 34:8). యూదా పత్రికలోని అబద్ధ బోధకులు సంఘానికి ఆత్మసంబంధమైన వికాసమును కలిగించుచుండిరని సాధికార ప్రకటనలు చేసారు, కాని వాస్తవానికి వారు సంఘము యొక్క

ఆత్మసంబంధమైన బలమును పూర్తిగా పీల్చేసారు.

అబద్ధ బోధకులు ఆత్మసంబంధమైన పోషణ గూర్చిన వాగ్దానమును ఇయ్యజూచినప్పటికిని, వాస్తవానికి వారు గాలి చేత ఇటు అటు కొట్టుకొనిపోవు **నిర్జల మేఘములై** యుండిరి. యూదా, పేతురు వలెనే, అబద్ధ బోధకులకు విరోధంగా ఎటువంటి నిర్బంధమైనను లేని నిందను మోపాడు. గ్రంథకర్త వాస్తవికమైన కోపోద్రేకమును అభివ్యక్తం చేసాడని చెప్పుకొనడం అతిశయోక్తి కాదు. వారి సిద్ధాంతం గూర్చిన అనాసక్తమైన విశ్లేషణను ఇయ్యడంలో యూదాకు ఆసక్తి లేకుండింది. దానికి బదులుగా, ఆయన వారిపై వ్యక్తిగతంగా ఎదురు దాడి చేసాడు. వారు ఏమైయుండిరో అది వారి బోధలకు ఆధారమయ్యింది. యూదా మనముందుంచిన ప్రతి ఒక్క రూపకాలంకారం. అవి సంపన్నమైనవిగాను విభిన్నమైనవిగాను ఉంటూ, ఆయన "వీరిని" చిత్రీకరించదలచిన పటమునకు దోహదపడుతున్నాయి.

మొదటిగా, వారు వాగ్దానం చేసిన వాటిని సమకూర్చలేదు, వారు "నిర్జల మేఘాలై" యుండిరి. కనానులోని జలశూన్యమైన వాతావరణంలో, నీళ్లు దొరకడం బహు కష్టంగా ఉండింది గనుక నీళ్లు ఒక అరుదైన సరుకయ్యింది. మధ్యధరా ప్రాంతంలో నుంచి పశ్చిమ పవనాలు ఆ ప్రదేశం మీదుగా వీచినప్పుడు, వాతావరణం చల్లబడుచుండింది. మేఘాల రూపుదిద్దుకున్నాయి, కొన్ని పర్యాయాలు కారు మబ్బులు ఏర్పడినవి గనుక అవి అమంగళసూచకంగా ఉండినవి. పగటి వేడి పెరిగినప్పుడు, అవి అతి తరచుగా చెల్లాచెదురయ్యాయి, ఆ ప్రదేశంలో వర్షాలు కురియలేదు. వర్షమును గూర్చిన వాగ్దానం కలిగియుండి ఆ ప్రాంతానికి లభించు ఉపశమనం కొరకు ఎదురుచూడటం, బాధలను పెంచింది కాని తగ్గించలేదు. సంఘానికి ఇవ్వడానికి అబద్ధ బోధకుల యొద్ద ఏమియు లేకుండింది. మాటలు మాత్రం – పాపము నుంచి ఉపశమనం, దేవునితో గల సమాధానం, రాబోవు జీవితం గూర్చిన వాగ్దానానికి సంబంధించిన మాటలు మాత్రం – ఉండినవి, కాని ఫలితం సున్న. చివరకు, వారి నుంచి మంచి ఏమియు లభించలేదు. వారి బోధలు ఆలకించినవారు దేవునికి మరింత దూరస్థులయ్యారే కాని, సమీపస్థులు కాలేదు.

అబద్ధ బోధకులు దేవుని సంఘానికి ఎదురుగానున్న యింకా ఎక్కువ అపాయములను నివేదించారు, దీనిలో భాగంగా వారు అటూ ఇటూ వారికనుకూలమై విధంగా విషయాలను తారుమారు చేయుచుండిరి. వారి సందేశం వారి సొంత ప్రయోజనాలకు లేదా రూపకల్పనలకు ప్రయోజనకరమైనవిగా ఉండటానికి అవసరమగు ఆ యా విధానాలకు అనుగుణంగా మారుచుండింది. వారు **గాలి చేత ఇటు అటు కొట్టుకొనిపోవుచుండిరి**. వారిని మించిన శక్తులకు వారు గురయ్యారని సూచింపబడుతుంది.

అబద్ధ బోధకులకు విరోధంగా యూదా తన దూషణ పరంపరను రూపకాలంకార త్రయముతో కొనసాగించాడు. వారు **కాయలు రాలి ఫలములు లేనివారై** యుండిరి. ఇది చాలదన్నట్టు, వారు **రెండుమారులు చచ్చినవారై** యుండిరి. ఒక చెట్టును గూర్చిన రూపకాలంకారము ఆధారంగా, వారు యోగ్యమైన దేనినైనను ఫలించలేక **వేళ్లతో పెళ్లగింపబడినవారై** యుండిరని యూదా చెప్పుతున్నాడు. ఈ వాక్యములోని వ్యాకరణ సంబంధమైన విరామ చిహ్నములు కొంత మేరకు దాని అర్థాన్ని నానా విధాలుగా మార్చుచున్నవి. NASB మరియు NRSV "ఫలములు లేక" అనే పదములను "ఆకులు రాలు కాలపు చెట్లతో" అను పదములకు చేర్చుచున్నవి. వ్యాకరణ సంబంధ విరామ

చిహ్నము, కామా (,)ను ఉపయోగిస్తూ, KJV అనువాదం మూడింటికి బదులుగా నాలుగు రూపకాలంకారములను సూచిస్తుంది. అది, "కాయలు రాలిన," "ఫలములు లేని," "రెండు మారులు చచ్చిన," మరియు "వేళ్లతో పెళ్లగింపబడిన చెట్లు" అని చెప్పుతుంది. NIV అనువాదం, "ఫలములు లేని" అనే పదములు వేళ్లతో పెళ్లగింపబడిన చెట్లను వర్ణిస్తున్నవని చెప్పుతుంది. అందులో, "కాయలు రాలి, ఫలములు లేని, వేళ్లతో పెళ్లగింపబడిన – రెండు మారులు చచ్చిన" కలవు. ఈ అనువాదములు కొంత మేరకు భిన్నముగా నున్న అర్థముల నిచ్చుచున్నవి, కాని వాటన్నిటిలోని అవగాహన మాత్రం స్పష్టంగా ఉన్నది: అబద్ధ బోధకులు, వారు ఫలించని విషయాలను వాగ్దానం చేసారు.

ఒకడు పంట పండుతుందను ఆశతో చెట్లను నాటును. ఇశ్రాయేలు ప్రజలు దైవభక్తిగల ఫలములను ఫలించలేదనేది దేవుడు వారి గూర్చి తన అసంతుష్టిని అభివ్యక్తము చేసినవాటిలోని అత్యంత సామాన్యమైన విషయమై యుండింది. ప్రవక్తయైన యెషయా ద్రాక్షా తోటను గూర్చిన సాదృశ్యమును ప్రయోగించాడు, కాని విషయం ఒక్కటే. దేవుడు తన ద్రాక్ష తోటను ఎలా సాగుచేసాడో, ఎలా ఎరువులు వేసాడో, మరియు దానిని ఎలా కాపాడాడో, ప్రవక్త వర్ణించాడు. "అది ద్రాక్ష పండ్లు ఫలింపవలెనని యెదురుచూచుచుండెను, గాని అది కారు ద్రాక్షలు కాచెను" (యెషయా 5:2). తత్ఫలితంగా దేవుడు తీర్పును ప్రకటించాడు: "నేను అది మేసివేయబడునట్లు దాని కంచెను కొట్టివేసెదను, అది త్రొక్కబడునట్లు దాని గోడను పడగొట్టి దాని పాడుచేసెదను" (యెషయా 5:5). ద్రాక్షతోట సాదృశ్యము ప్రవక్తలు ప్రయోగించుచుండిన సామాన్యమైన విషయమై యుండింది (యిర్మీయా 2:21; 12:10; యెహెజ్కేలు 19:10–14; హోషేయ 10:1). ఇదే అర్థాలంకారమును యేసు ఉపయోగించాడు (మత్తయి 21:33–41). ఇటువంటి సాదృశ్యముతోనే పేతురు అబద్ధ బోధకులను వర్ణించాడు, గనుక ఆయన చెప్పిన విషయం కూడ అదే. పేతురుకైతే, వారు "నీళ్లు లేని బావులును, పెనుగాలికి కొట్టుకొనిపోవు మేఘములునై" యుండిరి (2 పేతురు 2:17).

ఈ అబద్ధ బోధకులు "రెండు మారులు చచ్చినవారై" యుండిరని యూదా చెప్పినప్పుడు, సందేహమంతటిని తొలగించాలని ఇలా చెప్పాడు. వారి విషపూరితమై యుండిన సిద్ధాంతములతో పాటు, పోషణ నిచ్చు ఎవ్విధమైన ఫలములనైనను వారియ్యలేదు. వారు వర్షం కురిసి పునఃరుజ్జీవింపజేయబడాలని వేచియుండిన నారు మొక్కలు కారు. వారిలో జీవమేమియు లేదు. వారు ఏనాడో "పెళ్లగింపబడ్డారు." యూదా పాఠకులు వారి దరిజేరకుండా ఉండుట ఎంతైనా శ్రేయస్కరం. రాజీపడటానికి తావే లేదు.

**వచనము 13**. యాకోబు వలె, వారి జీవితములకు అవసరమై యుండిన దేవుని మార్గనిర్దేశనమును తిరస్కరించినవారిని యూదా. **గాలి చేత రేపబడి యెరిగిపడు సముద్ర తరంగములకు** పోల్చాడు (యాకోబు 1:6). వారి వలన తరువాతి నిమిషంలో ఏమి కలుగుతుందో, వారి నుంచి ఏమి ఆశింపబడవచ్చునో ఎవరికైనను ఎప్పుడైనను తెలిసియుండలేదు. వారు ఎవ్విధంగాను ఆధారపడదగినవారై యుండలేదు. వారు అస్థిరులు మరియు ఎప్పుడు ఏంచేస్తారో చెప్పరానివారు మాత్రమే కాదు, కాని వారు ప్రజలను దేవుని నుంచి తప్పుడు మార్గాల్లో తరలించుచుండినవారై యుండిరి. వారు **మార్గము తప్పి తిరుగు చుక్కలై** యుండిరి. "*Planet*" అనే ఆంగ్ల పదము "మార్గము తప్పి తిరుగు" అని

అర్థమిచ్చుచున్న గ్రీకు పదము (*planētēs*) నుంచి ఉత్పన్నమవుతుంది. గ్రహాలు, సుస్థిరముగా నుండిన చుక్కలవలెగాక, వాటిపై ఆధారపడినవాటిని తప్పుడు అక్షంలో నడిపించగలవై యుండినవి. అబద్ధ బోధకులు **గాఢాంధకారము** కొరకును, అదే సమయంలో నిత్యాగ్ని దండనకును నియమింపబడినవారై యుండిరి (వచనము 7).

## భక్తిహీనుల తీర్పు గూర్చిన హనోకు ప్రవచనము (14-16)

**14-15ఆదాము మొదలుకొని యేడవ వాడైన హనోకుకూడ వీరినిగూర్చి ప్రవచించి యిట్లనెను - ఇదిగో అందరికిని తీర్పు తీర్చుటకును, వారిలో భక్తిహీనులందరును భక్తిహీనముగా చేసిన వారి భక్తిహీన క్రియలన్నిటిని గూర్చియు, భక్తిహీనులైన పాపులు తనకు విరోధముగా చెప్పిన కఠినమైన మాటలన్నిటినిగూర్చియు వారిని ఒప్పించుటకును, ప్రభువు తన వేవేల పరిశుద్ధుల పరివారముతో వచ్చెను. 16వారు తమ దురాశలచొప్పున నడుచుచు, లాభమునిమిత్తము మనుష్యులను కొనియాడుచు, సణుగువారును తమ గతినిగూర్చి నిందించువారునై యున్నారు; వారి నోరు డంబమైన మాటలు పలుకును.**

**వచనములు 14, 15. ఇదిగో, అందరికిని తీర్పు తీర్చుటకు ... ప్రభువు తన వేవేల పరిశుద్ధుల పరివారముతో వచ్చెనని** యూదా రచించినప్పుడు, ఆయన హనోకు 1 అని సర్వసాధారణంగా ప్రస్తావింపబడు అప్రామాణికమైన ఒక గ్రంథంలో నుంచి ఉల్లేఖించి చెప్పుచుండెను. యూదా ఈ గ్రంథంలోని 1:9 ఉల్లేఖించి చెప్పాడు: "ఇదిగో, ఆయన అందరికిని తీర్పు తీర్చడానికి పదివేలమంది పరిశుద్ధులతో వచ్చును."[11] హనోకు ఒకటి అనే గ్రంథం శతాబ్దాల తరబడి ప్రసిద్ధిగాంచి అత్యంత శ్రద్ధతో అధ్యయనం చేయబడిన ఒక జటిలమైన రచనయై యున్నది. అది తొలి దశాబ్దాల్లో క్రీస్తుకు పూర్వము మరియు క్రీస్తు తరువాత కూడ దశలవారీగా కూర్చబడిందనేది పండితుల ఏకాభిప్రాయమై యున్నది. యూదా ఉల్లేఖించి చెప్పిన భాగము అది క్రైస్తవ యుగమునకు ముందు రచింపబడిందని హనోకు ఒకటిని బహు జాగ్రత్తతో అధ్యయనం చేసినవారు నమ్ముదురు.

హనోకు ఒకటి, యూదా ప్రస్తావిస్తున్న గ్రంథం, "హనోకు దేవునితో నడిచిన తరువాత దేవుడతనిని తీసికొనిపోయెను గనుక అతడు లేకపోయెను" (ఆదికాండము 5:24) అని ఒకని గూర్చి చెప్పబడిన వాని చేత రచింపబడిందని వాదించేవారు కూడ లేకపోలేదు. **హనోకు, ఆదాము మొదలుకొని యేడవ తరమువాడై యుండుట** ప్రాముఖ్యంగా గమనింపదగ్గ విషయమై యున్నది. ఆదికాండము 5వ అధ్యాయంలోని వంశావళి ఆదాముతో మొదలవుతుంది, హనోకు ఏడవ స్థానంలో ఉన్నాడు. "ఆదాము మొదలుకొని యేడవవాడు" అనే నియామకము హనోకు ఒకటిలో కూడ అగుపిస్తుంది.[12]

యుదులైనా, సరికదా క్రైస్తవులైన, కొన్ని మినహాయింపులతో, హనోకు ఒకటిని ప్రామాణిక గ్రంథాల్లో ఒకటిగా అంగీకరించలేదు, అయితే ఇది కొందరి దృష్టిలో బహు గొప్పగా గౌరవింపబడిన కార్యమై యుండింది. హనోకు ఒకటిని యూదా, "లేఖనము" అని సంబోధింపలేదు, కాని అతడు క్రొత్త నిబంధన ఇతర గ్రంథకర్తలు లేఖనమును ఉల్లేఖించి చెప్పిన అదే విధానంలో ఉల్లేఖించి చెప్పినట్టుగా అగుపిస్తుంది. పరిశుద్ధుడైన పౌలు తన

పలుకులను ప్రవక్తయైన యెషయాకు ఆరోపించిన అదే రీతిలో యూదా తన పలుకులను హనోకు ఒకటికి ఆరోపిస్తున్నాడు. యూదా ఆదికాండము 5:21-24లో నున్న హనోకును సూచిస్తున్నాడనుటకు ఎట్టి సందేహమైనను లేదు.

క్రొత్త నిబంధన గ్రంథకర్తలు పరిశుద్ధాత్మ ప్రేరేపణ మరియు అధికారముతో రచించారని నమ్మెడి మనలో కొందరికి, హనోకు ఒకటిలో నుంచి యూదా ఉల్లేఖించి చెప్పుతున్న విషయం కొంత సమస్యను సృష్టించవచ్చు. ఏదైన ఒక గ్రంథం ప్రేరేపింపబడిందని చెప్పడమంటే, అది నిజమైనదని నిశ్చయపర్చడమే అవుతుంది. అది, సత్యమైనదై యున్నది ఎందుకనగా అది దేవుని చేత ప్రేరేపింపబడింది, మరియు దేవుడు సత్యమైనవాడై యున్నాడు. అట్లయినను, ఈ సందర్భములో హనోకు చేత, కనీసం "ఆదాము మొదలుకొని యేడవ తరమువాడై యుండినవాడు" కానివాడైన హనోకు చేత, రచింపబడని ఒక గ్రంథం నుంచి వచ్చినవిగా ఉన్నట్టు అగుపిస్తున్న పలుకులను యూదా హనోకు ఒకటికి ఆరోపిస్తున్నాడు. ఈ ఉల్లేఖనము గూర్చి విశ్వాసులైతేనేమి, అవిశ్వాసులైతేనేమి అనేక ప్రశ్నలు లేవదీయవచ్చు: ఈ గ్రంథం హనోకు చేత, ఆదాము మొదలుకొని యేడవవాడై యుండిన హనోకు చేత వ్రాయబడిందని యూదా వాస్తవంగా అనుకున్నాడా? హనోకు ఒకటి యేసు పుట్టుకకు ముందటి మరియు తరువాతి శతాబ్దములలో రచింపబడిందని క్రైస్తవ మరియు యూదు పండితులు సమ్మతించుట లేదు కదా? యూదా, హనోకునకు ఆరోపిస్తున్న మాటలను ఆయన హనోకు ఒకటి అని మనము పిలుస్తున్న గ్రంథంలో నుంచి తీసుకున్నాడనే విషయాన్ని కాదనడం గణనీయమైనదేనా? ప్రేరేపణ సందర్భంలో, హనోకు ఒకటిని యూదా ఉల్లేఖించి చెప్పడంలో గల అంతర్భావములేమై యున్నవి? రెండు కారణాలనుబట్టి క్రైస్తవులు ఈ ప్రశ్నలతో పోరాడవలసి యున్నది: (1) అది సజ్జనత్వమునకు సంబంధించిన సంగతై యున్నది. లేఖనములు దేవుని చేత ప్రేరేపింపబడినవని క్రైస్తవులు ధ్రువీకరించినప్పుడు, ప్రేరేపణ గూర్చిన వారి గ్రహింపు యూదా రచించిన దానితో సామరస్యముగలదై యుండునట్లు చూడటానికి వారు సమర్థులై యుండవలెను. (2) అది సాక్ష్యమునకు సంబంధించిన విషయమై యున్నది. ఎవరికైనను, విశ్వాసియైనను లేదా అవిశ్వాసియైనను, సమాధానము చెప్పగలుగుటకు - అనగా, వారు నిరీక్షణ కలిగియున్న విషయానికి సంబంధించిన హేతువును చెప్పగలుగుటకు క్రైస్తవుడు సమర్థుడై యుండవలెను.

హనోకు గూర్చి యూదా ఉల్లేఖించి చెప్పడము, పరిశుద్ధ బైబిల్ యొక్క మౌఖిక ప్రేరేపణను నమ్ముతున్న మనకు ఒక సమస్యను సృష్టిస్తుంది, అట్లయినప్పటికిని అది అధిగమింపబడజాలని సమస్యే కాదు. హనోకు ఒకటి, "పరిశుద్ధాత్మవలన ప్రేరేపింపబడిన" (2 పేతురు 1:21) వారి చేత రచింపబడిందని యూదా నమ్మాడని చెప్పుకొనడానికి ఎటువంటి సంకేతమైనను లేదు. ఆయన ఉల్లేఖించి చెప్పుచుండిన మాటలు లేఖనములై యున్నవని యూదా చెప్పలేదు. ఒక విషయం కేవలం ఉల్లేఖించి చెప్పబడినంత మాత్రాన అది లేఖనమైయున్నదని గ్రంథకర్త భావించాడను ధ్వనింపునీయాల్సిన అవసరం లేదు. ఉదాహరణ పౌలు, ఒక విషయాన్ని విడమరచి విశదీకరించడానికి కొన్ని పర్యాయాలు లౌకిక గ్రంథకర్తల రచనలను ఉల్లేఖించి చెప్పాడు. ఇంతేగాక, అనాగరికమైన ఆరాధన పద్ధతులను అనుసరించిన జ్ఞానులలో కనీసం ఒక్కనికైనా పేరుపెట్టడానికి పౌలు "ప్రవక్త" అనే పదమును ప్రయోగించాడు (తీతు 1:12). దేవుడు తన ప్రజలకిచ్చిన ధర్మశాస్త్రము, ప్రవక్తలు, మరియు

లేఖనములకు ఉండిన అదే అధికారముగల పనిగా యూదా పరిగణించుటనుబట్టి హనోకు ఒకటిని అతడు ఉల్లేఖించి చెప్పాడని అనుకొనాల్సిన అవసరం లేదు.

యూదా ఉల్లేఖించి చెప్పిన మాటలను వాస్తవానికి జలప్రళయమునకు ముందుండిన హనోకు రచించాడని ఒక దృక్పథము చెప్తుతుంది, గనుక ఏదో ఒక విధంగా అవి దేవుని కటాక్షము చొప్పున హనోకు ఒకటిలో భద్రపర్చబడినవి. హనోకు పలుకులు జలప్రళయము గుండా, ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశంలో నాలుగు వందల సంవత్సరములుగా చేసిన తాత్కలిక యాత్ర గుండా, వారు నలుబది సంవత్సరములు అరణ్యములో చేసిన సంచారము గుండా, ఇశ్రాయేలు జనాంగము వెయ్యేళ్ల కాలం ఎదుర్కొనిన దౌర్భాగ్యకరమైన పరిస్థితుల గుండా, మూజువాణీ లేదా వ్రాతమూలకముగా బ్రతికి బయటపడ్డాయనే విషయం ఈ దృక్పథమును సమర్ధించడానికి అవసరమై యుంటుంది. ఆ యా కథావృత్తాంతములు జలప్రళాయానికి ఎంతో కాలం ముందే సంభవించిన సంఘటనలను వర్ణించినప్పటికిని, సృష్టి కథావృత్తాంతమును దేవుడు మనకు బయలుపరచినప్పుడు ఇటువంటిదే సంభవించింది. యూదా సందర్భాములో, హనోకు ఒకటిలో యథార్థమైనదై యుండిన విషయాన్ని అతడు ఎంపికచేసుకొనునట్లు పరిశుద్ధాత్మ అతనిని నడిపించియుండును. ఏద ఏమైనా, ఈ దృష్టికోణంగలవారు, ఇతరమైన ఏ ప్రాచీన గ్రంథకర్తయైనను, పరిశుద్ధ బైబిలును రచించిన గ్రంథకర్తలతో సహా, హనోకు ద్వారా అందజేయబడిన మాటల గూర్చి ఏమైనను ఎరిగియుంటున్నట్టు అగుపించడంలేదని అంగీకరించాల్సి వుంటుంది. కనీసం, వారు ఎరిగియుండిరని చెప్పుకోడానికి కూడ ఏ నిదర్శనమూ లేదు.

తాను చెప్పదలచిన విషయాన్ని స్పష్టంగా చెప్పడానికి హనోకు ఒకటిని యూదా మామూలుగా ఉల్లేఖించి చెప్పుచుండెననేది ఈ ఉల్లేఖనమును గూర్చిన మరొక దృక్పథమై యున్నది. హనోకు ఒకటి సుపరిచితమై యున్నవారికి యూదా రాసాడను విషయం స్పష్టమవుతుంది. ఇంతేగాక, అది హనోకునకు, ఆదాము మొదలుకొని యేడవవాడైన వానికి, ఆరోపింపబడిన విషయం తొలి పాఠకులకు సుపరిచితమై యుంటుంది. యూదా మామూలుగా ప్రజాదరణ పొందిన ప్రయోగమును తన కొరకు సానుకూలం చేసుకున్నాడనేది సాధ్యమే. ఆయన ఉల్లేఖించి చెప్పిన విషయం హనోకునకు ఆరోపింపబడినదని యూదా మరియు తన పాఠకులు అర్థంచేసుకున్నారు. ప్రస్తుతానికి, ఆ గ్రంథమును ఎవరు రాసారు, ఎప్పుడు రాసారన్న విషయం గూర్చి యూదా ఆందోళన చెందలేదు. తాను చెప్పదలచుకున్న విషయాన్ని చెప్పడానికి మాత్రమే యూదా ఆ మాటలను మామూలుగా అరువుతెచ్చుకున్నాడు. నా నిర్ణయం ప్రకారమైతే, ఈ దృక్పథం చాలావరకు సరైనదే.

హనోకు ఒకటి నంచి యూదా ఉల్లేఖించిన విషయంలో ఉలికిపడజేసే సిద్ధాంతపరమైన నవకల్పన గాని మరియు ప్రభువు తిరిగి రానైయున్నాడను సర్వసామాన్యమైన ధ్రువీకరణము గాక మరొక ప్రవచనము గాని లేదు. యూదా రాసిన పత్రిక, పరిశుద్ధ బైబిలులోని మిగిలిన గ్రంథముల వలెనే, దాని సందర్భోచితంగా పఠింపబడవలెను. యూదా తాను ఉల్లేఖించి ప్రస్తావించిన మాటలు ఆదికాండము 5:21-24లోని హనోకు చేత పలుకబడినవని లేదా వ్రాయబడినవని అతడు నమ్మాడనే తుది అభిప్రాయమును పాఠకుడు ఏర్పరచుకొనవలెనని హనోకు ఒకటి నుంచి ఉల్లేఖించి చెప్పబడినదను సందర్భం అధికారంతో అడగడం లేదు. క్రీస్తు పుట్టుకకు మునుపటి మరియు క్రీస్తు పుట్టిన తరువాతి సమీప సంవత్సరములలో అది

ఆరంభమయ్యిందనేది మాత్రమే యూదా ఉల్లేఖించిన పని గూర్చి మనకు తెలిసిన విషయమై యున్నది. హనోకు ఒకటిలోని మాటలను అరువు తెచ్చుకొనుచూ, క్రైస్తవ బోధలను వక్రీకరించుచుండిన అబద్ధ బోధకులకు తీర్పు తీర్చడానికి దేవుడు రానైయున్నాడని యూదా వ్యక్తంచేస్తున్నాడు.

మనము ఈ క్రింది విషయాలను ధ్రువీకరించుకొనడం ముఖ్యమై యున్నది: (1) క్రొత్త నిబంధనలోని గ్రంథములన్నియు దేవుని చేత ప్రేరేపింపబడినవే. అందుచేత. అవన్నియు క్రీస్తు సంఘమునకు సాధికారపూర్వకమైనవై యున్నవి. (2) యూదా వ్రాసినదంతయు దేవుని చేత ప్రేరేపింపబడినదే. అందుచేత, అది సత్యమై యున్నది. (3) ప్రేరేపణ అనగా ఏమిటో, లేఖనము దానంతట అదే నివేదించు విధానం ప్రకారం క్రైస్తవులు అర్థంచేసుకొనాల్సి వున్నది, అంతేగాని ప్రేరేపణ అనే పదము యొక్క అర్థమును గూర్చి వారు అదివరకే ఏర్పరచుకొనియున్న భావమునుబట్టి కాదు. (4) యూదా యొక్క తొలి పాఠకులు మరియు అటుతరువాతి పాఠకులందరు అర్థంచేసుకొనవలెనని దేవుడు కోరుతున్న విషయాన్ని చెప్పదలచిన యూదా, అతడు ప్రేరేపింపబడిన ప్రకారం హనోకు ఒకటిని ఉల్లేఖించి చెప్పాడు. (5) ఆయన సంబోధించిన సంఘములో ఇబ్బందులు కలుగజేయుచుండిన అబద్ధ బోధకులు, అతడు చెప్పుతున్న దానినిబట్టి తెలియుచున్న అంతర్భావం ప్రకారం, ఇతర అబద్ధ బోధకులందరు, క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు దేవుని చేత తీర్పు తీర్చబడుదురనేది యూదా చెప్పుతున్న విషయమై యున్నది.

హనోకు ఒకటిలో నుంచి తీసికొనబడిన మాటలు, వారి శరీరేచ్ఛలను అనుసరిస్తూ, అవినీతిమయమైన జీవితములు జీవించువారికి దేవుడు తీర్చు తీర్పు గూర్చిన సమగ్రతను వ్యక్తం చేయడానికి అందుబాటులో నున్న సాధనంగా కొనసాగుతున్నాయి. ఆచరణరూపకమైన పదము **భక్తిహీనము** అయియున్నది. ఈ పదము NASB అనువాదం ప్రకారం 15వ వచనంలో నాలుగు పర్యాములు అగుపిస్తుంది, *asebeia* మరియు *asebēs* అనే విశేషణములను మరియు *asebeō* అనే క్రియా పదమును అనువదించడానికి ప్రయోగింపబడుతుంది. అతడు ఎదుర్కొనచుండిన అబద్ధ బోధకులను వర్ణించడానికి ఇదే సరైన పదమని యూదా దీనిని ఎంపిక చేసుకున్నాడు. 1 హనోకు 1:9లోని మాటలు వాస్తవానికి ఇలా వున్నాయి: "దుర్మార్గులను ఆయన నాశనము చేయును మరియు వారు చేసిన ప్రతి విషయానికి ఉత్తరవాదులనుగా, పాపులు మరియు అతనికి విరోధముగా చేసిన దానికి సమస్త మానవులను మందలించును." హనోకు ఒకటి యొక్క గ్రీకు పాఠాంతరము, యూదా పత్రిక ప్రక్కలో ఉంచబడినప్పుడు అది మాటల్లోగల సన్నిహిత సామరస్యమును చూపిస్తుంది.

హనోకు వాస్తవానికి యూదా మరియు అతని పాఠకులు ఎదుర్కొనిన బోధకుల గూర్చి వ్రాయుచుండెనని యూదా సాధికారంతో చెప్పుకొనలేదు. విశేషంగా, "భక్తిహీనుల" గూర్చి ఆ పుస్తకంలో వ్రాయబడిన విషయం, ఆయన ఏ ప్రజల గూర్చి వ్రాసాడో వారికి కూడ వర్తిస్తుందని ఆయన హనోకు ఒకటిలో నుంచి ఉల్లేఖించి ప్రస్తావించిన విషయం చెప్పుచున్నది. అబద్ధ ప్రవక్తల దురహంకారము ఒక సమస్యగా కొనసాగుచునే యున్నది. వారు దేవునికి విరోధముగా **కఠినమైన మాటలు** మాటలాడారు, ఆ మాటలు వారు **భక్తిహీనులైన పాపులై** యున్నారని స్పష్టంచేసింది. అందుచేత, వారు **తీర్పును** ఎదుర్కొన్నారు,

అనగా, దేవుని ఖండనకు గురయ్యారు.

**వచనము 16**. తేలికగా మోసపోయేవిరిని అబద్ధ బోధకులు తేలికగానే మూడు విధాలుగా మోసం చేసారు. మొదటిది, అపొస్తలిక సందేశమును అందించినవారిని వారు అపఖ్యాతిపాలుజేసారు. వారు **సణుగువారును, తమ గతిని గూర్చి నిందించువారునై** యుండిరి. నిర్మాణాత్మకమైన విమర్శ మరియు సణగడం రెండు బొత్తిగా భిన్నమైనవైయున్న ధోరణిలో ఉన్నాయి. క్రైస్తవులను పాపిష్ఠియైన స్వయం అతిలాలసత్వం నుంచి తప్పించవలెనను ఆసక్తి అబద్ధ బోధకులకు ఏ మాత్రమును లేదు. క్రీస్తు శరీరమును అనగా, సంఘమును బలముగ బలపర్చవలెనను తాత్పర్యము వారికి లేదు. సణుగుడు, మనస్సు స్థితుగతులతో, తమ గతిని గూర్చి నిందించుటతో, దేనితోనూ సంతోషింపక ప్రతి దానికీ ఆక్షేపణలు చేసే ప్రవృత్తితో కూడా సహచరిస్తుంది. **తమ దురాశల చొప్పున నడుచుటను** మించిన ఉన్నతమైన ప్రోత్సాహకము వారిలో లేకుండింది. సంఘ సమస్యలను పరిష్కరిస్తూ దాని అవసరములను తీర్చడానికి తమ శాయశక్తులను తక్కువలో తక్కువగా దోహదపర్చుచు, సంఘ సేవ చేయువారిని విమర్శించువారు సంఘంలో ఎక్కువగా ఉన్నప్పుడు సంఘము పీడింపబడుతుంది.

రెండవదిగా, అబద్ధ బోధకులు ఇతరులను వంచిస్తూ తమ కోసం అనుచరులను పోగుచేసుకున్నారు ఎందుకనగా **వారు డంబమైన** మాటలు పలికారని యూదా సెలవిచ్చాడు. ప్రగల్భాలు పలుకువారు తమ్మునుతాము అత్యున్నతంగా హెచ్చించుకొనుచుందురు. ప్రతి సమస్యకు వారి యొద్ద ఒక సమాధానముంటుంది. ఒకడు తనను గూర్చి తాను కుటిలమైన లేదా కుటిలమైనవని అంతగా అగుపించని విధానాల్లో అతిశయోక్తులు పలుకవచ్చు. ఇతరులు చెప్పే విషయాలు వినడానికి గాని, ఇతరుల నుంచి, ఇతరులలో ప్రభువు సహోదరులైన యాకోబు మరియు యూదా వంటి వారు ఉన్నప్పటికిని, వారి నుంచి నేర్చుకొనడానికి గాని దురహంకారులకు సమయముండదు. దయ మరియు గౌరవము వంటి సద్గుణముల యొక్క ప్రాముఖ్యత గూర్చి క్రైస్తవులకు నేర్పింపబడింది. క్రైస్తవులు తమ్మునుతాము ముందుకు చొచ్చుకొనిపోడానికి ప్రియాతిప్రియమైనవాటిగా అంటిపెట్టుకొని యుండు ఈ విశిష్ఠ లక్షణములను చెదరగొట్టడానికి అబద్ధ ప్రవక్తలు కొన్ని పర్యాయములు వేటాడుదురు. గారడీవాడైన సీమోను వలె, యూదా పత్రికలోని అబద్ధ బోధకులు "వారెవరో గొప్పవారని చెప్పుకొనుచుండిరి" (అపొస్తలుల కార్యములు 8:9). ఈ విధంగా, వారు చెప్పిన విషయాలను విమర్శించకుండా లేదా వాటికి తీర్పు తీర్చకుండా అంగీకరించిన ప్రజలను అమితంగా ప్రభావితం చేయుచున్నవారయ్యారు.

మూడవదిగా, **లాభము నిమిత్తము మనుష్యులను కొనియాడుట** ద్వారా అబద్ధ బోధకులు యూదా సంబోధించిన క్రైస్తవ సమాజములలో కాలు మోపగలిగారు. అబద్ధ బోధకులు వారి గూర్చి పలుకుచుండిన ముఖస్తుతి మాటల పట్ల తన పాఠకులు తక్కువ శ్రద్ధను చూపించినట్లయితే వారు ఒక మంచి పని చేసినవారవుతారని యూదా సూచించాడు. దానికి బదులుగా, వారు ఉపదేశించుచుండిన విషయాల గూర్చి అతి జాగ్రత్తపరులై యుండాలి.

# అన్యయము

## సర్దుబాటు, సద్గుణము కానప్పుడు
## (వచనములు 10-16)

నేను మరియు నా సతీమణి కొందరు కళాశాల విద్యార్థులతో కూడ గ్రాట్జ్, ఆస్ట్రియాలో, ఇంటింట సువార్త ప్రచారోద్యమంలో పాల్గొనుచుంటిమి. సంఘములో ఒక సౌకర్యవంతమైన సహవాస గది ఉండింది, ఆ యా ప్రాంతాలకు వెళ్లి వచ్చిన తరువాత యౌవనులు ఆ గదిలో కూడుకొనుచుండిరి. ఒకానొక మధ్యాహ్న సమయంలో, మేము తిరిగి వచ్చేసరికి ఈ సహవాస గది మా విద్యార్థులతోపాటు యింకా కొందరు అపరిచితులతో నిండియుండింది. విద్యార్థులు ఈ అతిథులకు మమ్ములను పరిచయం చేసారు. వచ్చిన ఈ యౌవనులు ఉల్లాసకరమైనవారై యుండిరి, వారికి మైత్రిపూర్వకమైన ఒక మంచి నాయకుడున్నాడు, అతనికి షుమారు ముప్పై ఐదు సంవత్సరాలుంటాయి.

మా యౌవన విద్యార్థులకు ఈ యౌవన ఉపదేశకులతో అంత ఎక్కువ అనుభవం లేదు. వచ్చిన అతిథులు వారు యేసునందుంచుతున్న విశ్వాసమును వారితో పంచుకోడానికి వచ్చారని వారనుకున్నారు. ఇంటి నుంచి బయలుదేరక మునుపు ఈ మిషనెరీలు చేసుకున్న ఒప్పందంతో వీరికి పరిచయము లేదు. వారు నేర్చుకోడానికి రాలేదు లేదా మా యౌవన విద్యార్థులతో సంభాషించడానికి కూడా రాలేదు. ఏదో ఒక విధంగా కాలు మోపడానికి వీలు కల్పించుకొని అక్రమంగా చొరబడాలని వారు వచ్చారు. ఇట్టి పరిస్థితిలో ఏంచేయాలో మాకు తెలియలేదు, వారితో వ్యవహరించడం మాకు కష్టంగా ఉండింది. వచ్చిన అతిథులను మేము కొంచెం గట్టిగా ప్రశ్నించినట్లయితే, మేము వారి స్నేహితులను వెళ్లగొట్టడానికి ప్రయత్నిస్తున్నామని మా యౌవన విద్యార్థులు అనుకుంటారు. అబద్ధ బోధకుల అసలు రంగును అర్థంచేసుకొనడంలో యౌవనులు మరియు అనుభవంలేనివారు తరచుగా కష్టపడుతుంటారు.

యూదా కూడ ఇటువంటి పరిస్థితినే ఎదుర్కొని యుండవచ్చు. అతని పాఠకులలో అనేకులు యౌవనస్థులైన క్రైస్తవులై యుండిరి. వారికి పరిపక్వత కొరవడింది, వారిలో అక్రమంగా చొగబడాలని ప్రయత్నించుచుండిన వీరి దొంగచాటు విధానాలేవో తీర్మానించుకొనగల అనుభవం అంతగా లేదు. వారిని నిందించుటలో యూదా కపటమేమీ కనుపర్చలేదు. అతని కనుపర్చలేదు. అతని మాటలు మనకు కఠినమైనవిగా ఉన్నట్టు కనబడవచ్చు, కాని ప్రభువు సహోదరుడు తాను చెప్పదలచిన విషయాన్ని దుమ్ము దులిపే చీపురుతో తేలికగా కొట్టినట్టుగాక, సుత్తెతో గట్టి కొట్టుచున్నట్టు కచ్చితంగా నొక్కివక్కానించాల్సిన అవసరం ఏర్పడింది. సామాన్య శైలిలో చెప్పాల్సివచ్చింది. మనము మృదువుగా ఉండాల్సిన సందర్భాలుంటాయని మనము ఒప్పుకోవాలి. ఒకడు ఎల్లప్పుడు సత్యమును ప్రేమతో మాటలాడవలెను (ఎఫెసీయులకు 4:15). ఇదంతా, నిజమే, కాని క్రీస్తు సిద్ధాంతములతో రాజీ కుదుర్చుకొనడానికి ప్రయత్నించు వారితో క్రైస్తవులు నిర్ణయాత్మకంగా విడిపోవాల్సిన ఒక సమయం వస్తుందనేది కూడ నిజమే. హెచ్చరించి మరియు మందలించిన మీదట, భక్తిహీనమైన ప్రవర్తన ఎన్నడునూ తాళజాలబడదని క్రైస్తవులు స్పష్టంగా తెలియజెప్పాల్సి వుంటుంది.

## సూచికలు

[1]E. Earle Ellis, *Prophecy and Hermeneutic in Early Christianity* (Grand Rapids, Mich.: Baker Books, 1993), 220-26. [2]ఉపోద్ఘాతము మరియు క్లుప్తమైన వ్యాఖ్యానము కూడ ఉన్న హనోకు ఒకటి యొక్క ఒక ఆంగ్ల అనువాదమును James H. Charlesworth, ed., *The Old Testament Pseudepigrapha* (New York: Doubleday, 1983), 1:5–89లో చూడవచ్చు. హనోకు ఒకటి, 6–19లో ఆదికాండము 6వ అధ్యాయంలో పేర్కొనబడిన దేవుని కుమారుల గూర్చిన విషయమున్నది. [3]Richard J. Bauckham, *Jude, 2 Peter*, Word Biblical Commentary, vol. 50 (Waco, Tex.: Word Books, 1983), 53. [4]Wisdom of Solomon 10:7 (NRSV). [5]"సొదొమ పట్టణము ఎక్కడ ఉన్నదో నిశ్చయంగా చెప్పరాదు" అని విక్టర్ పి. హేమిల్టన్ చెప్పుతున్నాడు. ఇంకా "అది ఉత్తరమున గాని లేదా దక్షిణమున గాని ఉన్న విషయం నిజమని నిరూపించడానికి సునిశితమైన పురావస్తుశాస్త్ర త్రవ్వకాల నిదర్శనం ఏదియును ఇంత వరకు బయటికి రాలేదని" కూడ ఆయన చెప్పాడు. (Victor P. Hamilton, *The Book of Genesis: Chapters 18-50*, The New International Commentary on the Old Testament [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1995], 31.) [6]A Commentary on the Epistles of Peter and of Jude, Black's New Testament Commentaries (London: Adam & Charles Black, 1969), 258 J. N. D. Kelly. [7]lbid., 261. [8]Tobit 5:4; 6:11; 7:9; 8:2; 9:5; 11:1; 12:6. [9]మోషే క్రొత్త నిబంధన యొక్క ఒక ఆంగ్ల అనువాదం Charlesworth, 1:919-34లో లభిస్తుంది. [10]వ్యాకరణ సంబంధమైన ఇటువంటి ఏర్పాటునకు "anacoluthon" అనేది సాంకేతికపరమైన పదమై యున్నది.

[11]హనోకు ఒకటి, 1:9 యొక్క ఈ అనువాదము Charlesworth, 1:13-14 నుంచి తీసికొనబడింది. [12]1 Enoch 60:8.